స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 259 • * హైద్రాబాద్ శనివారం 6-10-62 * • 4 పేజీలు 7 నయాపైసలు

యమన్ విప్లవ ప్రభుత్వానికి పోటీగా ప్రవాస ప్రభుత్వం

జడాహ (సౌదీ అరేబియా) అక్టోబర్ 5: యమన్ సింహాసనానికి తాను వారసుణ్ణని చెప్పుకొనే ప్రిన్స్ సైఫుల్ ఇస్లాముల్ హసన్ ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినటుం యెమనే వర్గాలద్వారా తెలుస్తున్నది.

గత వారం సైనిక తిరుగుబాటులో ఇమామ్ ఎల్ బదర్ మృతి తర్వాత యమన్ రాజ్యానికి తానే వారసుణ్ణని ఇతను చెప్పుకుంటున్నాడు. ఈతను ఏర్పరచిన ప్రవాస ప్రభుత్వానికి అహ్మద్ ఎల్ సయారీ అధిపతిగా నియమింపబడినాడు. లండన్‌లో యమన్ మాజీ రాయబారిగా పనిచేసిన అహ్మద్ ఎల్ కామి విదేశాంగ మంత్రిగా నియమింప బడినాడు.

స్త్రీ పురుషులకు శుభవార్త

మీరు సాధ్యపడని రక్తహీన వ్యాధులచే బాధపడుట అనవసరము. డా॥ రాజా గారితో సంప్రదించి సంతృప్తి ఆరోగ్యం పొందండి. అన్ని రకాల సాధ్యపడని వ్యాధులను డా॥ రాజా శ్రద్ధతో పరిశీలించగలరు. లుకేరియా నిచ్చి నయం చేయగలరు. కుటుంబ నియంత్రణ, మరి సంతాన శక్తికి ప్రత్యేక గ్యారంటీ.

వేళలు :— ఉ॥ గం॥ 8 నుండి 1, సా॥ 4 నుండి 9-30

రాజా మెడికల్ హాల్

వై. యం. సి. ఎ. బస్ స్టాండు యెదుట, హైద్రాబాద్.

ఇంగ్లీషునువ్యతిరేకించడం కేవలంమూర్ఖత్వం

ఈ సమస్యతో దేశభవిష్యత్తు ముడిపడిఉన్నదని ప్రధాని నెహ్రూ

హిందీ అభివృద్ధి చెందాల్సిందేనని, ఇంగ్లీషు ప్రాధాన్యాన్ని విస్మరింపరాదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, అక్టో 5

ప్రపంచ మంతటా అన్ని దేశాలలో ఇంగ్లీషును నిర్బంధముగా నేర్చుకోవాలనే ధోరణి ప్రబలుతుంటే మనదేశములో ఇంగ్లీషును ఎత్తివేయాలని కొందరు చేస్తున్న ఆందోళన కేవలం మూర్ఖత్వాన్ని వ్యక్తంచేస్తున్నదని ప్రధాని నెహ్రూ నేడు వర్ణించారు.

జానకీదేవి మహావిద్యాలయ అను మహిళా కళాశాల భవనానికి ప్రారంభోత్సవం చేసిన తర్వాత ప్రసంగిస్తూ ఇది కేవలం భాషా సమస్యకాదని భారతదేశ భవిష్యత్తుకు సంబంధించినదని వీరు అన్నారు. బయటనుండివచ్చే గాలిని చేరనీయకుండా కిటికీలను తలుపులను మూసివేస్తే ఎలాఉంటుందో ఇంగ్లీషును తొలగించాలనడం అట్టిదేనని అందువల్ల దేశానికి నష్టం కలుగగలదని దేశంపతనం కాగలదని చెప్పారు ప్రధాని నెహ్రూ.

హిందీని అభివృద్ధి పరచి జాగ్రత్తగా వ్యాపింపచేయాలని హిందీ అంతర్ రాష్ట్రీయ భాషగా మాత్రమేకాక కేంద్రం మరియు రాష్ట్రాలమధ్యవ్యవహార భాషగా అభివృద్ధి చెందాలని ఇది అవసరమని ప్రధాని వక్కాణించారు. కాని తొందరిని నెమ్మదిగాచేయాలిగాని తెరిచిరుపులవల్లచేయ ప్రయత్నిస్తే హిందీకి ఇంకా వ్యతిరేకత పెరుగగలదన్నారు వీరు.

హిందీ నిస్సందేహంగా అభివృద్ధి పొందవలసిందే, వ్యాపింపవలసిందే కాని ప్రజలు ఇంగ్లీషును ఇతర విదేశభాష అనుకోర్చుకోవాలి, సోవియటుయూనియన్ తదితరులాంటి దేశాలలోగూడా ఇంగ్లీషు ఇతర విదేశ భాషలునిర్బంధ పఠనీయాలు చేయబడినవని తెలిపారు వీరు.

ఇంగ్లాండులో ప్రజలుఇతరులరోపాభాషల నేర్చుకుంటున్నారనిఈధోరణి ప్రబలుతున్నదని చెప్పారు. ఇంగ్లీషును ఎత్తివేయాలనడం కేవలం సంకుచిత్వంతో కూడినది. ఇది కూపస్థమండూక తత్వం ఈ తత్వంగతంలో దేశానికి పతనాన్ని తెచ్చింది నష్టాన్ని కల్గించింది అని అన్నారు భారత ప్రధాని.

స్పితి లోయ నుంచి 2 వేలమంది మనాలి చేరిక

మనాలి, అక్టో 5

గతవారం స్పితి లోయలో మంచు కొండలు విరిగి దారిలందైన చిక్కుబడిపోయిన దాదాపు 2 వేలమంది కార్మికులు నిన్న కులూలోయలోని తూర్పు భాగములో ఉన్న పర్వత కేంద్రం మనాలికి చేరుకున్నారు.

వీరిలో యెక్కువమంది టిబెటన్లు, షేపాలీయులు. కొన్నిచోట్ల అరడుగుల మంచాన కూడా మంచుపడిఉన్నదట. అదారులందిన ప్రాణాయాతనలు పడి వీరు 14 వేల అడుగుల ఎత్తునగల రోహటాంగు కనుమదాటివస్తున్నారు

సాహిత్య సేవా సమితి

(8-1-72 మోతిమార్కెట్, ఇసామియా బజార్) తృతీయ వసూలే శము 14వ తేదీ ఆదివారం ఉదయం 10-30 లకు డా॥ దివాకర్ల వెంటావధాని అధ్యక్షతన రెడ్డి హాస్టలు నందు జరుపబడును. "స్త్రీలు-ఉద్యోగాలు" అను శీర్షికపై ప్రముఖులు ఉపన్యసించెదరు.

టైమ్స్ ఆఫ్ ఇండియా సమ్మె విరమణ

బొంబాయి, అక్టోబర్ 5

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ. బి. చ్యవన్ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ఉద్యోగుల సంఘము పదిహేను రోజుల నుండి తాము సాగిస్తున్న సమ్మెను ఉపసంహరింప నిశ్చయించుకున్నది.

రేపు ఉదయం 8 గంటలకు పని వారలు తమ పనులలో చేరుతారు.

మ్యూజియంల నిర్వహణలో శిక్షణ

గవర్నర్ శ్రీ నగేష్ చే ప్రారంభోత్సవం

హైద్రాబాదు, అక్టో 5

భారతీయ మ్యూజియంలు ప్రజలలో విజ్ఞాన వ్యాప్తికి విశాలానికి తోడ్పడటంలోప్రధానపాత్రవహించాలంటే ఆధునిక మ్యూజియంల నిర్వహణ పురావస్తు ప్రదర్శనాశాస్త్రంపై పోస్టుగ్రాజుయేటు స్థాయిలో ఎంపిక చేయబడిన విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అవసరమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.ఎం. శ్రీ నగేష్ ఇక్కడ తెలిపారు.

వీరు నేడు సాలార్‌జంగ్ మ్యూజియంలో మ్యూజియంల నిర్వహణపై 8 వారాల శిక్షణకు ప్రారంభోత్సవం చేశారు. దక్షిణ భారతంలో మొదటి మారుగా నిర్వహింపబడుతున్న ఈ శిక్షణకు కేంద్ర ప్రభుత్వం పంపిన 15 గురు విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హైద్రాబాద్‌లో పారిశ్రామిక శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవ సందర్భంగా ప్రసంగిస్తున్న దృశ్యం.

బొంబాయిలో దొంగ బంగారం పట్టుబడి

దాదాపు 2 లక్షల రూపాయల విలువ మేరకు

బొంబాయి, అక్టో 5

నిన్న విక్టోరియా డాక్స్‌లో బొంబాయి కస్టమ్స్ అధికారులు దాదాపు 2 లక్షలు విలువగల 1840 తులాలదొంగబంగారం పట్టుకున్నారు. కొంత బంగారం ఒక పోలీసు కానిస్టేబిల్ దగ్గర దొరికింది. మరి కొంత బంగారం ఒక పోలీసు కానిస్టేబిల్ దగ్గర దొరికింది. ఒక వౌకలోఉన్న కొంత బంగారాన్నికూడా అధికారులు స్వాధీనపరచుకున్నారు.

నూనె శుద్ధి శక్తిని పెంచాల్సిన ఆవశ్యకత

నూనె పరిశ్రమ బృందం సిఫారసు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

మనదేశఇంధనతైలఅవసరాలతీర్చేందుకుగాను ఏడాదికి రెండు మిలియన్ టన్నుల ముడి నూనెను శుద్ధిచేయగలశక్తిని తైలశుద్ధికర్మాగారాలలో పెంచుతూ పోవాలని ఈమధ్య సోవియట్ యూనియన్, రుమానియా, బల్గేరియా దేశాల పర్యటించి వచ్చిన ఏడుగురు సభ్యుల నూనె పరిశ్రమబృందం సిఫారసు చేసింది. ఈ బృందాన్ని జాతీయ ఉత్పత్తి సమితి పంపింది. ఈ నూనె పరిశ్రమ ప్రతినిధివర్గం సమర్పించినవివేదికలో నూనె శుద్ధి శక్తిలో దేశము స్వయం సమృద్ధం కావాలంటే దేశ అవసరాలకన్నా పదిశాతము యెక్కువ ఉత్పత్తి శక్తి ఉండాలని అప్పుడే విదేశీ మారక ద్రవ్యం అవసరం ఈ విధంపై తగ్గగలదని అభిప్రాయపడినారు. నూనెశుద్ధిని శక్తినిపెంపొందించడంతోపాటు కందన తైలాలు పెట్రోల్, కెమికల్స్ వాక్స్‌నుఉత్పత్తి చేయడంపై ఎక్కువశ్రద్ధ తీసుకోవాలని వీనిపైగూడా విదేశ మారక ద్రవ్యం ఎక్కువ ఖర్చవుతున్నదని ఈ ప్రతినిధివర్గం సూచించింది.

మేలిరకం వ్యవసాయానికై విస్తరణ కేంద్రాలు

దేశంలో మరికొన్ని నెలకొల్పబడుతాయని డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్

న్యూఢిల్లీ, అక్టో 5

మేలిరకం వ్యవసాయ పనిముట్లు మిశ్రమజాతి మొక్కజొన్న మిశ్రమజాతిగడ్డిని ప్రచారంలోనికి తేవడానికై దేశంలో కొన్ని విస్తరణ కేంద్రాలు నెలకొల్పబడతాయని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్ సుభాగ్‌సింగు తెలిపారు.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థయొక్క 11 వందలఎకరాల వ్యవసాయ క్షేత్రంలోని వివిధ విభాగాల రెండున్నర గంటలసేపు ఈ మంత్రి నేడు పరిశీలించారు.

ఈ వ్యవసాయ పరిశోధనా సంస్థ కనిపెట్టిన మిశ్రమ జాతిమొక్కజొన్నలు, జొన్నలు సాధారణ రకాలకంటే పదిరెట్లు అధికంగా ఉత్పత్తిని ఇస్తాయి. ఇనిచేసిన ఎకరానికి 80 మంది మూడు మణుగుల ఫలసాయాన్ని పొందవచ్చు. ఈసంస్థరూపొందించిన కొత్తరకం గడ్డిగూడా బాగా పెరిగి పశుగ్రాసాన్ని ఇస్తుంది. దీనినిఎకరంలో మూడు లక్షల పౌండ్ల పొందవచ్చు.

కోరాపుట్ జిల్లాలో పులులబెడద

జయపూర్, (ఒరిస్సా) అక్టోబర్ 5

కోరాపుట్ జిల్లాలోని మాల్కాన్‌గిరి సాలిమేలాంమధ్య ఈవారంలో పులుల వాతపడి కనిపం తొమ్మిది మంది చనిపోయారు. ఈ పులులు వేటకై వేటగాండ్రి బృందం ఒకటి పంపబడింది.

పంచాయత్ సమితులు-గ్రామ పంచాయత్‌లు

సత్ఫలితాల సాధించడంలో కలెక్టర్లు తోడ్పడాలని ప్లానింగ్ మంత్రి

హైద్రాబాదు, అక్టో 5

గ్రామాభివృద్ధికార్యక్రమాల్లో సత్ఫలితాలను సత్వరవిజయాలను సాధించడానికై గ్రామ పంచాయత్‌లకు పంచాయత్‌సమితులకు జిల్లాకలక్టర్లు తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ జిల్లా కలక్టర్ల రెండవ రోజుసమావేశంలో పంచాయత్ రాజ్ ప్లానింగ్ శాఖల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి కోరారు.

నేటి సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, రెవెన్యూ మంత్రి రామచంద్రారెడ్డి, ఇతర మంత్రులు హాజరయినారు. రాష్ట్రంలో జిల్లాపరిషత్తుల నిర్వహణపై ముఖ్యమంత్రి ప్లానింగ్ మంత్రి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. పంచాయత్‌సమితులు ముఖ్యంగా గ్రామ పంచాయత్‌లు కొన్ని సరిగా పనిచేయడం లేదని వీని వ్యవహారాలలో కలక్టర్లు శ్రద్ధ తీసుకోవాలని మంచి ఫలితాల సాధించేందుకు తోడ్పడాలని ప్లానింగ్ మంత్రికోరారు. మూడునెలలకొకమారు పంచాయత్‌ల సమావేశం జరుపని పంచాయత్‌లఅధ్యక్షులు తొలగించివేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వీరు తెలిపారు.

శుద్ధాయుర్వేద విద్యార్థుల ఆమరణ నిరాహార దీక్ష

ఇండియన్ మెడిసిన్‌బోర్డు కార్యదర్శివద్దకు యునానీ విద్యార్థుల రాయబారం

హైద్రాబాద్, అక్టో 5

హైద్రాబాద్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలను ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ సంస్థగా రూపొందించాలని లేకున్న తమ కోర్కెను జి.సి.ఐ.యం.లో విలీనము చేయాలని కోరుతూ సంస్థలోని శుద్ధాయుర్వేద విద్యార్థులు ప్రారంభించిన ఆమరణ నిరాహారదీక్షకు నిజామియా తిబ్బియాలో శుద్ధయునానీ కోర్సు చదివే 60 మంది విద్యార్థుల సహకారము చేయాలతలపించినది. యునానీ విద్యార్థుల తరపున ఒక రాయబార వర్గం నిన్న ఇండియన్ మెడిసిన్‌బోర్డు కార్యదర్శిని కలుసుకొని కళాశాలలో జి.సి.ఐ.యం. కోర్సు పెట్టవలసిందని సూచిస్తూ దానివల్ల తమకు ప్రయోజనం జరుగగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

కలకత్తా, మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజీలు

మరో అయిదేళ్ళ పాటు పరిగణన

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

కలకత్తాలోని కలకత్తాస్టాక్ ఎక్స్ఛేంజి ఎసోసియేషన్ లిమిటెడ్‌కూ, మద్రాసులోని మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి ఎసోసియేషన్ లిమిటెడ్‌కూ మంజూరు చేయబడిన పరిగణనను మరో అయిదేళ్ళపాటు పునరుద్ధరించాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక వ్యవహారాలశాఖ యిచ్చిన పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

పశ్చిమ టర్కీలో అతివృష్టి

14 మంది మరణం

ఇస్తాంబుల్, అక్టో 5

మొన్న అధికవర్షాలవల్ల కలిగిన వరదల మూలముగా పశ్చిమటర్కీలో 14 మంది చనిపోయారు. అనేక ఇళ్ళు నాశనమైనాయి.

నగరంలో నీటిసన్నయి, విద్యుచ్ఛక్తి సప్లయిలు దెబ్బతిన్నాయి. ప్రజలు పాఠశాలల్లోను మెరకభూముల్లోను తలదాచుకున్నారు.

భారత సైనికశాఖ హెలికాప్టర్

చైనా సరిహద్దులలోకి చొచ్చుకు వెళ్ళిందట

హాంగ్‌కాంగ్, అక్టో 5

గాల్వాన్ నదీలోయ ప్రాంతములో 20 మంది భారత సైనికులతో కూడిన ఒక భారత సైనికశాఖ హెలికాప్టరు చైనాలోని సింకియాంగ్ రాష్ట్రములోనికి నిన్న మధ్యాహ్నము 2గంటల సమయమప్పుడు చొచ్చుకొని వచ్చినట్లు నవచైనా వార్తాసంస్థ ఆరోపించింది.

స్వాతంత్ర్యానికి రష్యా పెద్ద ఆటంకం

సమితిలో క్యుమింగ్‌టాంగ్ చైనా ప్రతినిధి విమర్శ

న్యూయార్క్, అక్టో 5

నిన్న బహిరంగ సమితిలో క్యుమింగ్ టాంగ్ చైనా ప్రతినిధి ప్రసంగించడానికి లేవగానే కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు వాకౌట్ జరిపారు.

క్యుమింగ్ టాంగ్ చైనా ప్రతినిధి బ్యూకెన్ వర్తమాన కాలంలో స్వాతంత్ర్యానికి పెద్ద ఆటంకంగా ఉన్నది రష్యా అని విమర్శించాడు.

సోమశిల ప్రాజెక్టుకు హయాలే కమీషన్ సిపార్సు

జడ్చర్లలో రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి వెల్లడి

జడ్చర్ల, అక్టో 5

జడ్చర్లలో నెలకొల్పబడ్డ శ్రీనివాస్ రైస్ ఆయిల్ మిల్స్‌కు రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య యీ నెల 1న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భములో జరిగిన సభకు శ్రీ కొత్త కేశవులు ఎం.ఎల్.ఏ. అధ్యక్షత వహించారు శ్రీ రామచంద్రరావు కల్యాణి ఎం.ఎల్.ఏ (వారాయణపేట) శ్రీమతి శాంతాబాయ్, వ్యవసాయ కమిటీ అధ్యక్షులు శ్రీ రంగారావు మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రభృతులు సభలో ప్రసంగించారు. రాష్ట్రమంత్రి డా॥ ఎం ఎస్. లక్ష్మీనరసయ్య తమ ప్రసంగంలో యీ మిల్లును నెలకొల్పినందుకు శ్రీగుర్భాపిశ్వనాథంగుప్తను అభినందించాడు. ఆటమిక్ పవర్ స్టేషన్ నెలకొల్పుటకై కొల్లాపూర్ తాలూకాలోని సోమశిలప్రాజెక్టునుహయాలే కమిషన్ సిపార్సు చేసిందని పారిశ్రామిక క్షేత్రం యేర్పాటు చేయుటకై తగు చర్యలు తీసుకోవడతాయని ఆయన వెల్లడించారు. శ్రీ విశ్వనాథంగుప్త వందన సమర్పణ చేశారు.

బొంబాయిలో టాక్సీల సమ్మె

బొంబాయి, అక్టో 5

టాక్సీకార్ల రేటును సవరించాలని కోరుతూ బొంబాయిలోని టాక్సీలన్నీ నేటి ఉదయమునుండి ఒకేదినం సమ్మె ప్రారంభించాయి. తాము సూచించిన స్కేలు ప్రకారము రేటు సవరణ జరగాలని టాక్సీ డ్రయివర్ల యూనియన్ కోరుతున్నది.

సెప్టెంబర్ 8న మహారాష్ట్రప్రభుత్వము ప్రకటించిన సవరణ రేట్లను యూనియన్ నిరాకరించింది.

పోర్టుఫోలియోలపునర్విభజన

హైద్రాబాద్, అక్టోబర్ 6

కీ॥ శే॥ శ్రీ ఎం. పళ్ళంరాజు నిర్వహించిన, పశుపోషణ, అడవులు, మత్స్యశాఖలను, ముఖ్య మంత్రి డా॥ నీలం సంజీవరెడ్డికి, ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు కేటాయించారు.

బ్రిటను వెడుతున్న సైనిక వైద్యదళం బట్టు

రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌తో సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 5

ఉష్ణప్రాంత శీతోష్ణస్థితికి అలవాటుపడేందుకు జరిపే ప్రయోగాలలో పాల్గొన డానికి బ్రిటను వెడుతున్న భారత సైనిక వైద్యదళం శాలూరు 30 మంది సిబ్బందిని భారత రక్షణ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ నిన్న ఉదయం కలుసుకున్నారు. లెఫ్టినెంటు కర్నల్ కె. వి. విశ్వనాథయ్యగారి ఆధ్వర్యంక్రింద వెడుతున్న ఈ బట్టు బ్రిటనులో శాలుగు నెలలు వుంటారు. అక్కడి వైద్యపరిశోధనా సంస్థలో శాలూరు సైనిక సిబ్బంది పరిశోధనా సంఘము వీరిని ఆహ్వానించింది. బ్రిటనులో శారు రాయల్ సైనిక వైద్యదళ సంస్థలను సందర్శించి ఆధునిక పద్ధతులను తెలుసుకుంటారు. ఈ బట్టు రేపు ఉదయము విమానంలో బ్రిటనుకు బయలుదేరుతున్నది. ఈ సమావేశానికి యీ క్రిందివారు వచ్చారు: డాక్టర్ యస్. భగవంతం, రక్షణ మంత్రిత్వశాఖ వైజ్ఞానిక సలహాదారు, లెఫ్టినెంటు జనరలు యస్.పి. భాటియా, రైలెక్టరు జనరలు, సాయుధ దళాలవైద్యశాఖ. లెఫ్టినెంట్ జనరలు బి.యం. రావు, రక్షణ మంత్రిత్వ గౌరవ సలహాదారు.

సమితిలో అల్జీరియా సభ్యత్వం

భద్రతా సంఘం సిఫారసు

న్యూయార్క్, అక్టో 5

ఐక్యరాజ్యసమితిలో అల్జీరియాకు సభ్యత్వం కల్పించడానికి సిఫారసు చేస్తూ గతరాత్రి భద్రతాసంఘం నిర్ణయించింది.

ఓటింగుతీసుకోగా అనుకూలముగా పదిమంది ఓటుచేశారు. క్యుమింగ్ టాంగు చైనా ప్రతినిధిమాత్రం తటస్థముగా ఉన్నారు. ఒకరు వ్యతిరేకించారు.

పల్లెటూరి వార్తలు

సాకర్యాలన్నీ ఉండే చిన్న మోటారు కారు

లండన్, అక్టో 5

అయిదుగురు గంటకు 60 మైళ్ళ వేగముతో ప్రయాణం చేయడానికి ఉపయోగపడే చిన్న మోటారుకారును బ్రిటన్‌లోని ఫోర్డు సంస్థ కొత్తగా తయారుచేసినది. ధర పెద్ద మోటారు ధరకంటే తక్కువ "కాన్సల్ కార్డినా" అని దీనిపేరు. 25 సెకండ్లలో గంటకు 60మైళ్ళ వేగం గతిని పొందుతుంది. ఈ మోటార్ కార్ ఇంధనానికు గాలన్ మారకు 88 మైళ్ళ ప్రయాణానికి సరిపోతుంది.

అస్సాం రైఫిల్స్ సిపాయి హత్య

ఇంఫాల్, అక్టోబర్ 5

మణిపూర్‌లోని మావో ప్రాంతము లో గల తుంగమ్ ఖులెన్ వద్ద నాగ దుండగులు పొంచి ఉండి అస్సాం రైఫిల్స్‌పార్టీపై కాల్పులు జరుపగా ఒక సిపాయి చనిపోయాడు. అస్సాం రైఫిల్స్ సైనికులు గూడా యెదురు కాల్పులు జరిపారు.

28 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైద్రాబాద్

1962 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

టెండర్ నోటీసు

దిగువనదాహరించిన పనులకు నిర్ణీతఫారములను ఎగ్జిబిషన్ కార్యాలయం ముకరంజాహి రోడ్ హైద్రాబాద్ నందు రు. 1/- చెల్లించిపొంది ప్రత్యేక టెండర్లు పంపగలరు.

(1) శాశ్వతాలిక విద్యుత్ సర్వాట్లు (లైసెన్సు కంట్రాక్టర్లు మాత్రమే)
(2) శాశ్వతాలిక మైక్రోఫోన్ సర్వాట్లు.
(3) తడకలు వెదురు స్టాల్స్ శాశ్వతాలిక నిర్మాణం.
(4) కంటర.
(5) బిల్డింగ్స్ అండ్ ఫర్నిచర్ నిర్వహణ.

టెండర్లు పంపుటకు ఆఖరి తేది 20-10-62 సా॥ 5-0 గం॥ అదే రోజు సా॥ 6-0 గం॥ టెండర్లు తెరువబడును.

సోవియటు మధ్య ఆసియాలో భారతీయ మాండలిక భాష

లెనిన్‌గ్రాడ్, అక్టోబర్ 5

గిస్సార్ లోయలో కొంతమంది వ్రజలు ఒక భారతీయ మాండలిక భాష మాట్లాడుతూండడం సోవియట్ భాషా శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. స్థానిక వ్రజలి భాష మాట్లాడే వారిని అఫ్ఘనీలంటారు. అయితే వారు మాట్లాడేది అఫ్ఘనీ భాషకాదు, అది ఒక భారతీయ మాండలిక భాష; దానిని వారు "వర్యా" భాష అంటారు. ఇంతవరకు సోవియట్ దేశంలో రోమనీభాషతప్ప ఏ ఒక్క భారతీయ మాండలిక భాష అయినా ఉన్నట్లు తెలియదు.

తజికిస్తాన్‌కు వెళ్ళిన భాషా శాస్త్రజ్ఞుల బృందమొకటి "వర్యా" భాష మాట్లాడే వ్రజలు సుమారు 1500 మందివున్నారనీ, వారు గిస్సార్ లోయలోనూ, ఉజ్బెకిస్తాన్‌లోని సుర్కన్ దర్యానదీ ప్రాంతంలో నివసిస్తున్నారనీ తెలుసుకున్నది. వారిలో వారి భాషనే మాట్లాడుకుంటారు. అది హిందీ పంజాబీ భాషలను పోలివుంటుంది.

"వర్యా" భాషను గూర్చి లెనిన్‌గ్రాడ్‌లో వివరాలు సేకరించబడ్డాయి.

వాన్సల్ రాకుమారుడు జూంగ్

కొన్నిరోజులక్రితం వ్రభుత్వ సైనికులచేతుల్లో మృతి: రేడియో ప్రకటన

ఖట్మాండు, అక్టోబర్ 5

పశ్చిమ నేపాల్‌లోని ఖజంగ్ మాజీ వాన్సల్ రాకుమారుడు యువరాజు టంజంగ్ కొన్నిరోజుల క్రితం నేపాల్ రాజు పైనికులతో జరిగిన ఘర్షణలో చనిపోయాడని నిన్న ఉదయం నేపాల్ రేడియో, వ్రభుత్వ వార్తాపత్రిక గోర్ఖా వెల్లడించినవి.

నేపాల్ రాజు ఒక రూ. 200 ఏండ్ల క్రితం వాన్సల్ రాజుకు ఒక ఒడంబడిక ద్వారా యిచ్చిన హక్కులను తిరిగి పొందేందుకు భారతదేశంలోని నేపాల్ రాజు పైనికులతో యువరాజు జంగు తిరుగుబాటు చేశాడట. తిరుగుబాటు కారుల్లో 10 మంది చనిపోయారని, మరో పదిమంది అరెస్టయ్యారని పైనికుల్లో ఎవరికీ అపాయం జరుగలేదని రేడియో తెలిపింది.

ఆర్మూరు మునిసిపాలిటీ

అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

నిజామాబాద్, అక్టోబర్ 5

అక్టోబర్ 14వ తేదీన జరిగే ఆర్మూర్ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికలలో దాదాపు 49 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. ఇచ్చట ప్రధానంగా మున్సిపల్ నియోజకవర్గాలున్నాయి. పోటీచేస్తున్న అభ్యర్థుల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది.

మున్సిపల్ కార్మికులచే వేతనాల నిరాకరణ

హైదరాబాద్, అక్టోబర్ 5

కరువుభత్యం జీతాల వేతనాలలో కలిపి ఇవ్వనందుకు నగర మున్సిపల్ కార్పొరేషన్ వివిధ వర్గాల పనివారలు నిన్న తమ వేతనాల తీసుకోలేదు.

మీకు కావలసిన

బోల్ట్‌లు, నట్లు, రివెట్స్ కొనుక్కు

తయారుచేయువారు

ఇండియన్ స్టీల్ & వైర్ ప్రొడక్ట్సు

లిమిటెడ్

కాశీనగర్ డబ్ల్యు. పి. మార్కు

సంప్రదించండి: డిస్ట్రిబ్యూటర్స్:

KANTILAL & BROTHERS

అన్నివిధములైన బోల్ట్‌నట్స్, వైర్ వైర్ల్స్ క్యాప్‌స్క్రూలు, సాకెట్‌స్క్రూలు, వాషర్స్ మొదలగువాటికి స్టాకిస్టులు కూడా

150, Narayan Dhuru St., Bombay-3, Phone: 322759.

పండిత డి. గోపాలాచార్యులవారి

అరుణ

స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు

ఆయుర్వేదౌషధాలయం శ్రీమతి సుబ్బమ్మ సుబ్బారావు

శుభకృత్సంవత్సరం ఆశ్వయుజ శుక్ల పంచమి
వ 1-25 మూల వ 1-34
ఉ వ 11-54 మొ. 1.34 వరకు
రా వ 11-20 మొ: 12-58 వరకు
(శాలివాహన శకము: 14-7-1884)
6-10-1962 శనివారము

"హరునకు మొక్కి మీకరుణ నార్తిదొరంగి యనూన సౌఖ్యముం బొరసితి నంచు వీడుకొని పోయె మహేంద్రుఁడు బ్రహ్మహత్య యాసురపతి నడ్డి వెన్కొనియెఁ జొచ్చె బి సాంతర మాతఁడందునుం బరిగొని యుగ్రవృత్తి నదిపైఁ జలంబున నమ్మహాత్ముని నిన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం 35280

6 అక్టోబర్ 1962

శనివారము

రష్యా - చైనా విభేదాలు

—[0]—

సోవియటు రష్యా కమ్యూనిస్టు చైనాల మధ్య విభేదాలను గురించి రోజుకొక చిత్రమైన విషయాన్ని వింటున్నాము. కమ్యూనిస్టు సిద్ధాంతవేత్తలు, కమ్యూనిస్టు భాష్యకారులు, సూత్రకారులు విడమరచి చెప్పిన నిర్వచనాలన్నీ నీటి బుడగలని, శాస్త్రీయమైనవి కావని, అర్థరహితమైనవని యీ విభేదాలవలన స్పష్టమగుచున్నది. కమ్యూనిస్టు దేశాలు యేపనులు చేయవని కామరేడులు వ్యాఖ్యానిస్తుంటారో ఆ కార్యాలన్నీ యీరోజు కమ్యూనిస్టు దేశాలలో ప్రత్యేకించి కమ్యూనిస్టు చైనాలో ప్రత్యక్షంగా కనుపించుచున్నవి. తమ వ్యాఖ్యానాలన్నీ కాలక్రమాన పటాపంచ లగుచుండుట వలన కమ్యూనిస్టు సిద్ధాంతవేత్తలకు కన్నులు తిరిగిపోతున్న సూచనలు కనుపించుచున్నవి.

ప్రపంచములోని వివిధదేశాలలో చెదురు మొదురుగా వ్యాపించియున్న కామరేడులందరికి మొన్నటివరకు మాస్కో ఒక్కటే ప్రధానమైన మఠము; అక్కడినుండి వినవచ్చిన దానినే వేదముగా భావించేవారు. కాని యిప్పుడు పెకింగులో మావో మఠము మరొకటి తయారయినది. మాస్కోకు పోటీగా, వ్యతిరేకంగా మావోతంత్రాలు శ్రుతిమించి పోతున్నట్లు అభిజ్ఞుల వలన తెలియుచున్నది. మాస్కో—మావోల మధ్య భారత కామరేడులు, ఇతర దేశాలలోని కామరేడులు అడకత్తెరలో యిరుక్కొన్నట్లు నలిగిపోతున్నారు. కమ్యూనిస్టు చైనాకు - సోవియటు రష్యాకు మధ్య చిలువలు పలువలుగా వ్యాపించిన శీతల యుద్ధానికి బీజానాపనము చాల సంవత్సరాల క్రిందటనే జరిగినది. 1949 లో పెకింగులో కమ్యూనిస్టుల ప్రభుత్వము యేర్పడి నప్పటినుండే యీకలతలు మొదలైనవి, స్టాలిన్ అధికారానికి వచ్చిన తరువాత చనిపోయిన స్టాలిన్‌పై ఆయన చేసిన విమర్శలు మావో ముఠాకు నచ్చలేదు. బహిరంగముగా నే కమ్యూనిస్టు చైనానాయకులు స్టాలిన్‌ను సమర్థించుచు కృశ్చేవ్ విమర్శలను ఖండించుచు మాట్లాడినారు. మాస్టర్ కృశ్చేవ్ శాంతియుత సహజీవనము ప్రాతిపదికగా అన్నిదేశాలతోను విశేషించి భారతదేశము వంటి స్వతంత్ర ప్రజాస్వామ్య దేశాలతో స్నేహసంబంధాలను యేర్పరచుకోవడము కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదులకు కన్నెర్రగానున్నది. వీటన్నిటికి తోడు భారతదేశపు సరిహద్దులలో కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదులు చేసిన దురాక్రమణనుగాని, కాశ్మీర్ విషయమున కమ్యూనిస్టు చైనా విస్తరణవాదులు అవలంబించుచున్న విధానమునుగాని సోవియట్ రష్యా బలపరచుటలేదు; మిస్టర్ కృశ్చేవ్ యొక్క యీ వైఖరి కమ్యూనిస్టు చైనాకు ఉన్మాదమును కలిగించుచున్నది.

ఇటీవల సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నేవ్ యుగోస్లావియాలో సుహృద్భావ పర్యటన జరిపినారు. ఆసందర్భములో యుగోస్లావియా నాయకుడు మార్షల్ టిటోను తీవ్రముగా ఖండించుచు కమ్యూనిస్టుచైనా నాయకత్వము ఒక ప్రకటన కావించినది. బహుశః దీనిఫలితముగానేమో కమ్యూనిస్టు చైనా పదమూడవ స్వాతంత్ర్యోత్సవాలను రష్యా, యుగోస్లావియా దేశాల రాయబారోద్యోగులు బహిష్కరించినారు. కొద్దిరోజుల క్రిందటనే కమ్యూనిస్టు చైనాలోని కాన్సులేట్లను సోవియటు రష్యా యెత్తివేసినది. రెండుసంవత్సరాల క్రిందట సోవియటు నిపుణులందరిని కమ్యూనిస్టు చైనా నాయకులు తమ దేశమునుండి తరిమివేసినారు. ఈ సంఘటనలన్నీ యీరెండు దేశాలమధ్య పెరిగిపోతున్న అఖాతానికి మచ్చుతునకలు మాత్రమే. మాస్కోకు వ్యతిరేకంగా ప్రపంచ నాయకత్వాన్ని చేపట్టాలన్న ఉబలాటము పెకింగుకు కలగడమే యీ కలహాలకు మూల కారణము.

ద్వారం నాయుడుగారికి ఢిల్లీలో సన్మానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

ప్రఖ్యాత వయొలినిస్టు ద్వారం వెంకటస్వామి నాయుడు 70వ జన్మదినోత్సవ సందర్భంగా ఆతనిని సన్మానించుటకు కేంద్ర సమాచార ప్రసార శాస్త్రి మంత్రి డాక్టర్ బి. గోపాల రెడ్డి అధ్యక్షతన ఢిల్లీలో 86 గురు సభ్యులుగల ఒక కమిటి ఏర్పడింది. అక్టోబర్ 29న వీరాంగీతకచేరిని ప్రత్యేకంగా ఏర్పాటుచేసి ఢిల్లీపౌరులవద్దన వీరికి నిధి సమర్పించ బడుతుంది. ఒక సావనీర్ గూడా ప్రచురింపబడుతుంది.

సమితికి చెల్లించవలసిన బాకీలు

ఈ సంవత్సరాంతానికి 224 మిలియన్ డాలర్లు

న్యూయార్క్, అక్టోబర్ 5

ఈ సంవత్సరాంతానికి ఐక్యరాజ్యసమితికి బాకీఉన్న మొత్తాలు 224మిలియన్ డాలర్లవరకు ఉంటుందని సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ నిన్న అన్నాడు.

ఇలాగే గనుక బాకీలు పెరిగి ఆర్థికమైన యిబ్బందులేర్పడితే ఐక్యరాజ్యసమితి శాంతి స్థాపనకు ఏ విధంగా సమర్థవంతమయిన కృషి జరుపగలదో అర్థంకావడం లేదని కూడా ఆయన అన్నాడు.

రుమేనియా అధ్యక్షుడు, ప్రధాని భారతదేశ పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 5

రుమేనియా అధ్యక్షుడు ఘూర్గు ఘూర్గూదేజ్, రుమేనియా ప్రధాని ఇయన్ ఘూర్గు మాదర్‌లు అక్టోబరు 12వ కలకత్తాకు వచ్చి రెండురోజులు భారతదేశంలో పర్యటిస్తారు. బొంబాయి, మెంగుళూరు, ఆగ్రాలు చూసుకుంటూ వారు అక్టోబరు 17న ఢిల్లీ చేరతారు. వీరి వెంట రుమేనియా విదేశాంగమంత్రి కార్నెలూ మనెస్కూ కూడా ఉంటాడు.

గ్రామాల్లో కనీసం మంచినీటి సౌకర్యం కల్పించండి

పంచాయతీ సమితుల సభ్యులకు రాష్ట్రమంత్రి డా॥ చెన్నారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబర్ 5

హాయత్‌నగర్ పంచాయతీ సమితి ప్రాంతంలో వెలకొల్పబడ్డ కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రానికి రాష్ట్రప్రణాళికలు, పంచాయత్‌రాజ్ శాఖామంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవానికి ముందు హాయత్‌నగర్ పంచాయతీ సమితి సభ్యుల సమావేశం జరిగింది. సమావేశములో రాష్ట్రమంత్రి డా॥ యం. చెన్నారెడ్డి ప్రసంగిస్తూ వివిధపంచాయతీసమితులనిర్వహణలో జరిగే వ్యవహారాలను కూలంకషంగా తెలుసుకొన అభినందిస్తున్నామన్నారు పంచాయతీసమితి యొన్నికల నిర్వహణను గురించి ఆయన ప్రస్తావించి యీ విషయములో అనేక ఫిర్యాదులు వచ్చాయని యిటీయింకా యిదే విధముగా జరిగితే పంచాయతీసమితులకు జరిగే యెన్నికల పద్ధతిని మార్చవలయుటకు ప్రభుత్వం ఆలోచించవలసి వస్తుందన్నారు.

పంచాయతీ సమితులు సాధించిన ప్రగతిని సమీక్షించి సమితి అభ్యున్నతికొరకు పంచాయతీరాజ్ సంస్థలు తృప్తికరంగా పనిచేయుటకు సభ్యులు తగినంత శ్రద్ధతీసుకొని కృషి చేస్తున్నట్లు తోచుటలేదన్న అభిప్రాయాన్ని ప్రణాళికల మంత్రి వ్యక్తము చేశారు అనధికారవర్గాలు, పంచాయతీసమితులలో చేయు అధికారులను అజమాయిషీ చేసేవారిని అదుపులో వుంచే అవకాశం రాగలదన్న ఆశాభావాన్ని వెల్లడించారు ఆయన.

రాష్ట్రంలో 20 జిల్లా పరిషత్తులు 8వందలు పంచాయతీ సమితులు 16 వేలు గ్రామ పంచాయతీలు పనిచేస్తున్నాయని రాష్ట్రమంత్రి డా॥ చెన్నారెడ్డి చెప్పారు.

జిల్లా పరిషత్తులవల్ల పంచాయతీ సమితులకు కొలాంటి యిబ్బంది లేదని మొత్తము సమితులలో పనానికి పైగా సక్రమముగా నిర్వహింపబడుతున్నాయని అయితే వున్న యిబ్బందల్లా ఒక గ్రామ పంచాయతీల వల్లనేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వున్న 16వేల గ్రామ పంచాయతీలలో 8వేలు సంతృప్తికరంగా పనిచేస్తున్నాయని మిగతావి గ్రామాల్లో ముఠాలు యేర్పడటానికి అవకాశమిస్తున్నందున మంచి జరగటానికి బదులు చెడు జరగడానికి వీలేర్పడుతున్నదన్నారాయన.

గ్రామపంచాయతీలచేనిర్వహించబడే సభ్యసమావేశాలను ప్రస్తావించి చాలామంది గ్రామపంచాయతీల అధ్యక్షులు సక్రమముగా సమావేశాలను జరుపుట లేదని ప్రణాళికల మంత్రి పేర్కొంటూ దీనిని సర్దుబాటు చేయుటకు ప్రభుత్వం పంచాయతీల చట్టానికి ఒక సవరణ తీసుకురావడానికి నిశ్చయించిందని యీ సవరణదృష్ట్యా మూడునెలలొకసారి సక్రమముగా సమావేశం జరుపని పంచాయతీ అధ్యక్షుడు తన పదవిని కోల్పోవటం జరుగుతుందని ఆయన వివరించారు. గత 10 యేండ్లలో సమాజాభివృద్ధి కార్యక్రమము ద్వారా జరిగినకృషినిప్రస్తావించి యీ శాఖకు ప్రభుత్వము సరిపోయినంత నిధులు సమకూర్చనప్పటికీ ప్రతి గ్రామములో ఒకమంచినీటిబావి యేర్పాటు కాలేదని ఆయన చెప్పారు. గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించుటకు నిర్దేశించబడ్డ యీ ముఖ్యకార్యక్రమాన్ని అయినా నిర్విఘ్నంగా పూర్తి చేసుకోవలసిందని పంచాయతీ సమితుల సభ్యులకు రాష్ట్రమంత్రి డా॥ యం. చెన్నారెడ్డి విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమం శీఘ్రంగా అమలు జరుగుటకు వీలుగా ప్రతిజిల్లాకు అదనపు నిధులతో సహా ఓ బోరింగ్ మిషన్లను యివ్వడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించిందని ఆయన చెప్పారు. హైదరాబాదు జిల్లాకు గాలివర్షిణితో పనిచేసే ఒక బోరింగ్ మిషన్ కూడా యివ్వబడుతుందని ఆయన వెల్లడించారు.

కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రానికి హాయత్‌నగర్ వీధి విద్యుద్దీపాలకు రాష్ట్రమంత్రి డా॥ యం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవంచేస్తూ భారతదేశపు పశుసంపదకున్న ప్రాముఖ్యాన్ని, విశిష్టతను ప్రస్తావించి యీ పశుసంపద విషయంలో విదేశీయులు గతంలో తగినంత శ్రద్ధతీసుకోలేదన్నారాయన.

సమితి సభ్యుల సమావేశానికి హైదరాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. భోజ్ రెడ్డి అధ్యక్షత వహించారు. హాయత్‌నగర్ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ మధుసూదనరెడ్డి అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు కేంద్ర పౌరవిమానయాన శాఖ ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్, శ్రీమతి వంగలక్ష్మీబాయి యం.పి, హైదరాబాదు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొండా సత్యనారాయణరెడ్డి కృత్రిమగర్భోత్పత్తిప్రాముఖ్యమును దేశంలో పశుసంపదను అభివృద్ధిచేయవలసిన అవసరాన్ని గురించి వుపన్యసించారు.

మొయినుద్దౌలా క్రికెట్ పోటీలు

అక్టోబర్ 6 నుండి ప్రారంభం

హైదరాబాదు, అక్టోబర్ 5

మొయినుద్దౌలా గోల్డుకప్ క్రికెట్ పోటీలు యీనెల 6వ తేదీ నుండి యిచట ప్రారంభమవుతాయి. భారతదేశంలోని ప్రముఖక్రికెటు ఆటగాండ్లే శాక వెస్టుఇండీస్ ఆటగాండ్లు నలుగురు యిందు పాల్గొంటున్నారు

మొదటి రోజు హైదరాబాదు, విజయవగరం జట్టుల మధ్య పోటీ, యుంటుంది. లోర్డుప్రెసిడెంటుజట్టు, ఆసోసియేషన్ ఎలెవెన్ జట్టు ఇండియన్ ఏర్ ఫోర్సుజట్టు కూడా పోటీలో పాల్గొంటున్నాయి.

జయసింహా క్యాప్టెన్‌గాగల హైదరాబాద్ జట్టులో లలీక్ మోహన్ (వైస్ క్యాప్టెన్), వెంకటేశ్, మహేందర్, జైరాం, రామకృష్ణ, ప్రేంకుమార్, అబిద్ అలీ, బిల్ఖాన్, వహీద్ యార్ ఖాన్, కలీముల్ హక్, మజ్‌హర్ అలీ బేగ్ (12వ బాడు), అమీర్ అలీ మరియు ఇప్తికార్ (రిజర్వు) ఉన్నారు.

విజయనగరంజట్టులో యం.యస్. హాల్డికర్, యస్.జి. అధికారి, దేవాడ్కర్, అమ్మూలీవాలా, సలీం దుర్రాని, హబీబ్‌అహమద్, ఆజాద్ లాల్, వై.వి. వకేల్, లంసన్, నజరత్, యస్. దేవేశా, బి.పి గుప్త ఉన్నారు.

విద్యార్థులపై లాఠీఛార్జి

నిజామాబాద్‌లో సంఘటన

నిజామాబాద్ అక్టోబర్ 5

నిజామాబాద్ గాంధీచౌక్‌లోగల మైసూర్ కేఫ్ సమీపాన మూడవతేదీనాడు విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి జరుపగా పలువురు విద్యార్థులు గాయపడినట్లు తెలిసింది.

హోటల్‌కు వెళ్ళిన విద్యార్థులు అక్కడ తమకు కావలసిన పదార్థాలను ఆలస్యంగా అందజేస్తున్న వర్తాట్లను గురించి హోటల్ పాలక వర్గముతో మర్యాదపడ్డారట అప్పటికి అదే సర్దుబాటైంది గాని మళ్ళీరాత్రి చెలరేగిందట. విద్యార్థులు రాళ్లురువ్వగా కౌంటర్ వద్దగల ఒకవ్యక్తికి దెబ్బ తగిలింది. దానిపై పోలీసులు వచ్చి విద్యార్థిగుంపుపై లాఠీఛార్జి జరిపి పారద్రోలారట.

నేపా ప్రాంతంలో కొత్త దళం

కేవలం పరిపాలనావిషయకమైన పునర్నిర్మాణ చర్యఅని రక్షణశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

నేపా ప్రాంతంలోనవో భారత సరిహద్దులలోని కొంత భాగాన్ని రక్షించే బాధ్యతతో తూర్పు కమాండ్‌లోని ఒక కొత్తదళాన్ని భారతరక్షణశాఖ ఏర్పాటుచేసింది.

ఇది పరిపాలనా విషయకమైన పునర్నిర్మాణముగా భారతరక్షణశాఖ ఒకప్రకటనలో పేర్కొన్నది

ఈ నూతన సైనికదళం జి.ఓ.సి గా లెఫ్టినెంట్ జనరల్ బి ఎం. కౌల్‌హాస్ నియమింపబడ్డాడు.

నేపా ప్రాంతంనుండి చైనీయుల్ని తొలగద్రోయడానికయి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశారన్న వార్త అవాస్తవం అని దుంభిప్రాయాలకు దారితీసేది అనీ రక్షణ శాఖ ప్రకటనలో ఉంది.

ఈ పునర్నిర్మాణంవల్ల ప్రత్యేక దళం ఏర్పాటు జరగడంగాని ప్రభుత్వ విధానంలో మార్పుగాని ఏమీ జరుగలేదని కూడా రక్షణశాఖ ప్రకటనలో ఉంది

---

10 మంది పాకిస్తానీల అరెస్టు

భారీ యెత్తున దొంగ బంగారం పట్టుబడి

కలకత్తా, అక్టోబర్ 5

పరైన విసా పత్రాలు లేకుండా భారత భూభాగంలో అక్టోబరు 2వ తేదీ అర్ధరాత్రి ప్రవేశించిన 10 మంది పాకిస్తానీలు సరిహద్దు ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న పోలీసులు అరెస్టు చేశారు. వీరంతా పాకిస్తానీయులేనని విశ్వసించబడుతున్నది. వారి వద్ద దొంగబంగారం భారీ యెత్తున పట్టుబడింది.

వినోద యాత్రాభివృద్ధికై సిఫార్సులు

ఉదకమండలం, అక్టోబర్ 5

భారతదేశానికి వినోదయాత్రికులు విరివిగా రావడానికి అడ్డు వస్తున్న ఆయా ప్రతిబంధకాలను ఇటీవల ఇక్కడ జరిగిన వినోదయాత్రాభివృద్ధి మండలి రెవ సమావేశములో పరిశీలించడం జరిగింది. వచ్చే కొలది సంవత్సరాలలో వినోదయాత్రికుల రాకపోకలను అభివృద్ధిపరచే నిమిత్తం మండలి అనేక ప్రతిపాదనలను చర్చించింది. అన్నితరహాం విదేశీ యాత్రికులకు, భారతీయ యాత్రికులకు సౌకర్యాలను అభివృద్ధిపరచడానికి స్వదేశంలో సమైక్యతను పెంపొందించడానికి స్వదేశీయుల వినోద యాత్రాభివృద్ధి ప్రాథమికంగా ఉపయోగపడుతుంది గనుక దీనికి అత్యధిక ప్రాముఖ్యం యిస్తామని ఈ సందర్భంలో మండలి నొక్కివక్కాణించింది.

పెద్ద పెద్ద నగరాలలోనూ, చిన్న చిన్న పట్టణాలలో కూడా అన్ని తరహాల యాత్రికులకు పనికివచ్చేట్టు హోటల్ వసతిని మరింత అధికంగా ఏర్పాటు చేయాలని మండలి అభిప్రాయపడింది.

హోటల్ పరిశ్రమకు బుణాలు, పన్నులనుండి కొంత కాలం పాటు మినహాయింపు మొదలయిన సదుపాయాలు కల్పించబడ్డాయనీ ఈప్రోత్సాహక చర్యలవల్ల హోటల్ నిర్మాణ కార్యక్రమంలో కొంతవరకు దేశంలో ఆసక్తికలిగిన జనులు తగువిధంగా ఈ సదుపాయాలను వినియోగించుకోవడం జరగడంలేదని, రవాణా, కమ్యూనికేషన్ లమంత్రి శ్రీజగ్‌జీవన్ రామ్ అన్నారు- కొత్తహోటళ్ళను నెలకొల్పడంలో ఆర్థికంగా శాముభాగస్వామ్యం వహించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలని ఆయన సూచించారు.

రాకపోకల మార్గాలలో హోటళ్లు

పెద్ద పెద్ద పట్టణాలలో హోటళ్ళ నిర్మాణానికి అనువయిన స్థలాలను సంపాదించడంలో ఎదుర్కొన వలసి వస్తున్న చిక్కులను గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలు హోటళ్ళ నిర్మాణానికి అనువయిన స్థలాలను కేటాయించి తగిన సరసమైన మార్కెట్టు ధరలకు నిర్దేశన స్థలాలు లభ్యపడేట్లు చూడాలని మంత్రి మాంచంకాలు బొంబాయి, కలకత్తాలలో విమానాశ్రయాలవద్ద, హోటళ్ళను నిర్మించడానికిగల అవకాశాలను పరిశీలించడం జరుగుతుందని కూడా ఆయనఅన్నారు.

కొన్ని నిర్ణీతమయిన వినోద యాత్రా కేంద్రాలను సమన్వితంగా అభివృద్ధి పరచాలన్న ప్రతిపాదనకు మండలి అంగీకరించింది. రాష్ట్ర ప్రభుత్వాలలో సంప్రదించి వచ్చే రేపలలో ఇందునిమిత్తం సమూనా పథకాలను రూపొందించడానికి గాను పాంతేకక పరిశీలక బృందాన్ని ఏర్పాటుచెయ్యాలన్న నిర్ణయాన్ని మండలి ఆమోదించింది. ఏ రాష్ట్రమూ వినోద యాత్రాభివృద్ధి పథకాల నిర్వహణలో వెనుకబడి వుండకుండా చూడేనిమిత్తం ఏటి జాయేడు పని ఎంతవరకూ జరిగింది సమీక్షిస్తూ వుండాలని కూడా మండలి నిశ్చయించింది.

వన్యమృగ సంరక్షణ అవసరమనీ అయినా వేటనిమిత్తం వినోద యాత్రలను కొంతవరకు ప్రోత్సహించ వలసి వుందనీ మండలి అంగీకరించింది. అధికారుల అనుమతిలేకుండా జరిగే వేటను అరికట్టడానికి అనుమతిలేని వ్యక్తులు వేటకువచ్చే వినోద యాత్రికులకు ఏజంట్లుగా పనిచేయకుండా నివారించడానికి తగువర్యలు తీసుకోవాలని మండలి అభిప్రాయపడింది. విదేశీ యాత్రికులకూ, స్వదేశ యాత్రికులకూ ముఖ్యంగా జంతువుల ఫొటోలు తీసుకొనగోరే వారికి వన్యమృగ కేంద్రాలలో సౌకర్యం కల్పించడం అవసరమని మండలి వొక్కి చెప్పింది.

పర్వత విశ్రాంతి కేంద్రాలు

పర్వత విశ్రాంతి కేంద్రాలకు వినోద యాత్రలను ప్రోత్సహించే మార్గాలను మండలిచర్చించింది. స్కూళ్ళకూ యూనివర్సిటీలకూ, ఇరుగు పొరుగున ఉండే రాష్ట్రాలతో ఒకేసారిగా శాఖ సెలవులు వచ్చునగా క్రమంలో వచ్చేట్టు ఏర్పాటుచేసి, పర్వత విశ్రాంతి కేంద్రాలకు వినోద యాత్రలు మరింత యెక్కువకాలం జరిగేట్టు చూడాలని గత సమావేశములో చేసిన సిఫార్సును మండలి పునరుద్ఘాటించింది. సముద్ర తీరాలలో విశ్రాంతి కేంద్రాలను అభివృద్ధి పరచాలని ఇయా రాష్ట్రాలతో కలిసి వీలయినంత త్వరలో ఈ సమస్యను గురించి సాంకేతిక పరిశీలన జరపాలనీ అంగీకరించ బడింది. రాష్ట్రటూరిస్టు సలహా సంఘాలతో పాటు ముఖ్యమైన వినోద యాత్రా కేంద్రాలలో స్థానికంగా చిన్నచిన్న వినోద యాత్రాభివృద్ధి సంఘాలను కూడా ఏర్పాటుచేయాలని మండలి సిఫార్సు చేసింది.

స్వదేశీయుల వినోద యాత్రికులు

రేడియో సమాచార మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి ప్రసంగిస్తూ విదేశీ యాత్రికులకు వ్యక్తిగతంగా స్వదేశీయులతో పరిచయం కలిగేట్టుగా చేయాలనీ సరసమయిన రేట్లకు వినోదం మొదలయిన సౌకర్యాలు వారికి సమకూర్చేట్టు చూడాలనీ అన్నారు.

ఇవి విదేశీ యాత్రికుల అభిరుచులకు అనుగుణముగానూ జాతీయమైన విగానూ కూడా ఉండాలని ఆయన సూచించారు స్వదేశాన్ని గురించి ప్రజలు యెక్కువగా తెలుసుకొనేందుకు వీలుగా స్వదేశీయుల వినోద యాత్రలను ప్రోత్సహించడం అవసరమని అన్నారు. ఇందునిమిత్తం తక్కువ రేట్లు వసూలుచేసే హోటళ్ళు విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేయాలని, పెద్దపెద్ద ప్రాంతాలవద్ద విశ్రాంతి భవనాలు నిర్వహించాలని డాక్టర్ రెడ్డి సూచించారు.

కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ చర్చను ముగింపుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని వినోద యాత్ర ప్రాముఖ్యాలు ఇప్పుడిప్పుడే గమనిస్తున్నాయనీ, వినోదయాత్రికులు స్వదేశానికి అతిథులవంటి వారన్న అభిప్రాయాన్ని విరివిగా ప్రచారంలోకి తేవాలనీ అన్నారు విదేశాలనుంచి వచ్చే వినోద యాత్రికులను స్థలాభావానికి వినియోగించుకోనేవారు కొందరున్నారని ఈ పోకడను అరికట్టడానికి తగినచర్యలు తీసుకోవలసిన అవసరమున్నదని అభిప్రాయపడ్డారు.

భారత దేశములో వినోదయాత్రికులకు ఆకర్షకంగా ఉండే స్థలాలు మొదలైన వాటిని గురించి ప్రచారం చేయడానికి టూరిస్టు డిపార్టుమెంటు చేస్తున్న కృషిని వివరించే నిమిత్తము, రేడియో సమాచార మంత్రిత్వశాఖ వారు ఈ సమావేశము సందర్భంగా ఒక ప్రదర్శనము ఏర్పాటు చేశారు.

పశ్చిమ జపాన్‌లో శ్రీ మురార్జీ పర్యటన

టోకియో, అక్టోబర్ 5

భారతకార్మికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి యీ ఉదయము పశ్చిమ జపాన్‌లో తన పర్యటన ప్రారంభించారు. ప్రాచీన జపాన్ రాజధాని వారాను ఆయన యీ ఉదయము సందర్శించారు. వారాలోశ్రీమురార్జీ దేశాయి టోడైజీ దేవాలయాన్ని కూడాచూశారు ప్రపంచములోకెల్ల అతి పెద్దదాని నిర్మితకళవనము యిదేనని ప్రతీతి. ఈ దేవాలయములో బ్రహ్మాండమైన బుద్ధవిగ్రహముంది.

శ్రీ మురార్జీ దేశాయి భారత నౌకాశ్రయవహాణాల మంత్రి రాజబహద్దర్‌తో కలిసి ఆతర్వాత టోకియో చేరారు. జపాన్ ప్రాంతములోని పారిశ్రామిక కేంద్రాలను ఇరువురూ సందర్శించగలరు. అక్టోబర్ 7వ ఇరువురూ నాగసాకి నగరానికి వెళ్తారు. అక్కడ భారతప్రభుత్వముకొంటున్న "భారతజయంతి" అను నౌక జల ప్రవేశోత్సవానికివారుహాజరవుతారు.

అక్టోబర్ 9వ ఇరువురూ టోకియోకు తిరిగి వస్తారు.

ఉప్పల్‌గూడాలో నేషనల్ కెడెట్లకు శిక్షణ

హైదరాబాద్, అక్టోబర్ 5

రాష్ట్ర నేషనల్ కెడెట్ల 12వ సర్కిల్ వార్షిక శిక్షణ శిబిరం ఉప్పల్‌గూడాలో గత నెల 27 మంచి నిర్వహించబడుచున్నది ఈ శిబిరం ఈనెల 10వ తేదీవరకు జరుగుతుంది. దీనిలో 19 పాలిటెక్నిక్ సంస్థలకు చెందిన 16వందలమంది విద్యార్థులు. 85మంది విద్యార్థినులు శిక్షణపొందుతున్నారు.

ఈ కెడెట్లకు శిబిరంలో శరీర వ్యాయామము. ఆయుధాలు వినియోగించుట, క్రీడలందు ఆసక్తి పెంపొందించుకొనుట సంగీతము మొదలైన వాటిలో శిక్షణ యివ్వబడుచున్నది-

---

కెన్యాలో అరెస్టులు

నైరోబి, అక్టోబర్ 5

మావ్‌మావ్ ఉద్యమం తర్వాత దాని అడుగుజాడల్లో తయారైన భూస్వాతంత్ర్యసేనకు సంబంధించిన సభ్యులను ఈ తెల్లవారు జామునే పోలీసులు అరెస్టు చేయడానికి ప్రారంభించారు- నేడు ఈ ప్రయత్నములో కెన్యా పోలీసులు 26 గురిని నిర్బంధించారని తెలుస్తున్నది-

శాంతి భద్రతలకై ప్రభుత్వం తగు చర్యలు గైకొంటుందని కెన్యామంత్రిమండ

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కి.హెర్ట్జ్)

అక్టోబర్ 7 ఆదివారం

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము, 7-45 తెలంగాణ జానపద యాయ్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్నింగ్ ట్యూన్స్, 8-35 సుబ్బలక్ష్మి సంగీతం, 8-45 పిల్లలకు పాటలు, 9-00 బచ్చోంకి దునియా, 9-30 ప్రసారసమాప్తి.

మ: 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, మహిషాసుర మర్దిని సంగీత రూపకం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక మరాఠీసంగీత్, 2-10 ఉ-వా, 2-20 కాలవినోదం పిల్లల కార్యక్రమము, 3-00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వరవాణి రాష్ట్రోత్సవదినంలోనం గోష్ఠి లలిత్ సంగీత్, 7-00 తె-వా, 7-15 శ్రీదాసమీక్ష (ఉర్దూ), 7-30 వాద్య బృందము, 8-00 చిత్రసీమ, 8-30 తెంగారీబాయ్: ఖయాల్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

69.42 మీ (8655 కి.హెర్ట్జ్)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కి.హెర్ట్జ్)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 తె. ఆనంతరామరావు: వయోలిన్, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కి.హెర్ట్జ్)

సు: 12-30 హైదరాబాదు ఎ వలె, 3-10 శాస్త్రీయ సంగీతం, 2-30 హైదరాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

50.12 మీ (4990 కి.హెర్ట్జ్)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 రాగ లక్షణము: గౌళ, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 వెంకట రత్నం నాయుడు శతవార్షికోత్సవములపై రేడియో సమీక్ష, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము, 7-45 త్యాగరాజ కృతి సమూహ్నాయం చిలకలపూడి వెంకటేశ్వర శర్మ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలపెట్టి పిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 చదేగులాం అలీఖాన్, 1-00 సుందరంపల్లి సూర్యనారాయణ మూర్తి: క్లారినెట్, 1-30 లలిత సంగీతం: కె. వెంకటేశ్వరరావు, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ వలె, 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కల్పలత- శ్రోతలు కోరిన పాటలు, 8-00 నవశక్తి సంగీతరూపకం రచన: కె. రామభద్రరావు సంగీతం: పి. విశ్వనాథం, 8-30 ఇంద ధనుష్ము ముక్కలయింది హిందీ నాటికకు తెలుగు మూలం: దేవరాజ్ దినేష్, 9-00 అం-వా, 9-15 ఆంగ్లప్రసంగం, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 కాశీబాబులో రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి శతవార్షిక దినోత్సవములపై రేడియో సమీక్ష, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విశేషాకర్షణగల "వివిధ భారతి"

ఆకాశవాణి లలిత వినోద కార్యక్రమము, "వివిధ భారతి" ప్రసారం కాకముందే అక్టోబర్ 3వ తేదీనాటికి అయిదేళ్ళు పూర్తి అయ్యాయి. మొదట్లో రోజు మొత్తము మీద అయిదుగంటల సేపు మాత్రమే ఈ కార్యక్రమము ప్రసారము అయ్యేది. అటువంటిది ఇప్పుడు మామూలు రోజుల్లో రోజుకు 9 గంటలు, ఆదివారాలు ముఖ్యమైన పెలవు దినాలలో రోజుకు 10 గంటల 15 నిముషాల పాటు ఈ వివిధ భారతి కార్యక్రమము ప్రసారం అవుతోంది. ఈ కార్యక్రమ ప్రసార సమయాన్ని ఇంకా పెంచడానికి పథకాలు పరిశీలనలో ఉన్నాయి.

మంచి శక్తిమంతమైన రెండు షార్ట్ వేవ్ ట్రాన్స్మిట్టర్లపై ప్రసారం కావడంతోపాటు, ఈ వివిధ భారతి కార్యక్రమము - ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా, కటక్, విజయవాడ, వెంగుళూరు, ఇండోర్, లైపూర్ మొత్తము తొమ్మిది కేంద్రాలనుంచి మీడియమ్ వేవ్ ట్రాన్స్మిట్టర్లపై కూడా ప్రసారం అవుతోంది. ఆకాశవాణి విస్తరణ పథకం క్రింద ఎంచుకొన్న కొన్ని కేంద్రాలనుంచి ఈ కార్యక్రమము ప్రసారముచేసే నిమిత్తము మరో 88 మీడియమ్ వేవ్ ట్రాన్స్మిట్టర్లను ప్రత్యేకించడంకూడా జరిగింది

ఆకాశవాణి ప్రసారాలలోకెల్లా ఉత్తమమైన వినోద కార్యక్రమాలను వివిధ భారతిలో ప్రసారం చేయడం జరుగుతోంది. ఇందులో జానపద, సినిమాసంగీతం, వాద్యసంగీతం, వాద్య బృందసంగీత కార్యక్రమాలు, అపకీర్తి అనకంగా ఉండే చిన్నచిన్న నాటికలు, చిన్నచిన్న హాస్య రచనలు, కవిత, కథలు మొదలైనవి, "ఇంద్రధనుష్," "రసవంతి," "హవామహల్" ఇంకా ఇతర శిక్షిక్షణ క్రింద ప్రసారం కావడముచేత మంచి వైవిధ్యం పాటించబడింది. వివిధ భారతి కార్యక్రమ నిర్మాతలు శ్రోతలకు వినోదంతోపాటు మంచి అభిరుచిని కల్పించాలని ఆదర్శముగా పెట్టుకొన్నారు.

"వివిధ భారతి" మొత్తం దేశం అంతటికీ ఉద్దేశింపబడిన అఖిల భారత కార్యక్రమము. దేశములోని అన్ని ఆకాశవాణి కేంద్రాలనుంచి అందివచ్చిన రికార్డు చేయబడిన కార్యక్రమాల సహాయముతో ఈవివిధ భారతి కార్యక్రమము రూపొందించబడుతోంది. ప్రతి కేంద్రం ఉత్తమ వినోద కార్యక్రమాలను ఎన్నికచేసి లేదా ప్రత్యేకముగా వివిధ భారతికోసమని ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి వాటి టేపులు రికార్డింగులను న్యూఢిల్లీలోని వివిధ భారతి కేంద్రానికి పంపుతాయి. దేశము నాలుగు దెరుగులనుంచీ అందివచ్చిన ఈ రికార్డులన్నీ వివిధ భారతి కార్యక్రమ నిర్మాతలు వింటారు. విని వీటిలో అత్యుత్తమమైన వాటిని ఎంచుకొని, మార్పులు చేర్పులుచేసి సంస్కరించి తిరిగి రికార్డు చేసి సమన్విత కార్యక్రమాన్ని రూపొందిస్తారు. జాతీయ దినోత్సవాలు, పండుగలు, వార్షికోత్సవాలవంటి ప్రత్యేక సందర్భాల కోసం ప్రత్యేక కార్యక్రమాలుకూడా వివిధ భారతి నిర్మాతలు రూపొందిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి మంచి ప్రచారం వచ్చిందనడానికి శ్రోతల వద్దనుంచి పరంపరగా వస్తున్న ఉత్తరాలు సాక్ష్యముగా స్వీకరిస్తే ఇది విజయవంతమైనదనే భావించవచ్చును. వివిధ భారతి కార్యక్రమము వింటున్న శ్రోతల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈ కార్యక్రమ ప్రచారము విదేశాలకు కూడా ప్రాకింది. ఆఫ్రికా, ఇండోనేషియా, నేపాలు, పాకిస్తాన్, బర్మా, మలయా, థాయ్‌లాండ్, ఎథియోపియా, మడగాస్కర్ వంటి సుదూర దేశాలలోని ప్రజలుకూడా ఈ కార్యక్రమమువట్ల అత్యంత ఆసక్తి కన్పరుస్తున్నారు.

ప్యారిస్, అక్టో 5

భవిష్యత్తులో ప్రెంచి అధ్యక్షుని ఎన్నికలద్వారా ఎన్నుకోవాలనికాను ఒక ప్రతిపాదనను ఆమోదించక పోతే కాము రిఫెరెండాగలమని ఫ్రాన్సు అధ్యక్షుడు జనరల్ డిగాల్ నిన్న హెచ్చరించారు.

నగర వార్తలు

ఆంధ్ర యువజనసంఘ మాసిక కార్యవర్గం

ఆంధ్రయువజన సంఘ సర్వసభ్య సమావేశము సెప్టెంబరు 30 వ తేదీన గాంధీభవనములో శ్రీ కె విశ్వనాథరావు అధ్యక్షతన జరిగి 62-63 సంవత్సరపు మాసిక కార్యనిర్వాహకవర్గము ఎన్నుకోబడింది. స్వర్గీయ శ్రీ మల్లి పూడి వళ్ళంరాజు మరణమునకు గాఢ సంతాపాన్ని వెలిబుచ్చి, వారి ఆత్మ శాంతికోరుతూ సభ్యులు రెండు నిమిషములు లేచి మౌనముద్రను పాటించిరి. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ పాలిశెట్టి గోపాల కృష్ణయ్యగారు అధ్యక్షులుగ సభ్యులందరు సర్వసమ్మతముగ ఎన్నుకొనిరి. ఈ క్రిందివారు మిగతా పదవులకు సర్వసమ్మతముగ ఎన్నుకొనబడిరి:

ఉపాధ్యక్షులు శ్రీ వి-ఆర్-కె-చారి, నిర్వాహకులు శ్రీ కె- విశ్వనాథరావు, కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ, కోశాధికారి శ్రీ పి-వి-రాఘవేంద్రరావు, సహాయ కార్యదర్శులు (1) శ్రీ జి- సుబ్బారావు (2) కుమారి కమలకతమడి, (3) కుమారి వి- రాధాకుమారి.

సీతారాంబాగులో గాంధి జయంతి

2వ అక్టోబరు సాయంత్రము 5-30 గంటలకు హనుమాన్ కాడా, సీతారాంబాగ్‌లో రెసిడెంట్స్ అసోసియేషన్ వజాన "గాంధి జయంతి" ఉత్సవము శ్రీమాన్ పంచాంగం వేంకట పరదాచార్యులుగారి అధ్యక్షతన జరిగినది.

ఉదయం సప్త కార్యవర్గ సభ్యులు, అధికార సభ్యులు మరియు కొందరు యువకులు శ్రమదానంచేసి పరిసరములకి పాంశాలిన్ శుభ్రపరిచారు.

సాయంత్రపు జహిరంగ సమావేశములో "గాంధేయ సిద్ధాంతములపై" సభాధ్యక్షులు మరియు శ్రీ గోవర్ధనం రామాచార్యులు, శ్రీ పముత్రాం శ్రీనివాసాచార్యులు, శ్రీ ఎ-వి-రాఘవాచార్యుల ప్రసంగించారు. పిదప సుప్రసిద్ధ వేద విద్వాంసులైన శ్రీమాన్ పంచానం గోపాలాచార్యులు "గీతాప్రవచనము" కావించారు. కార్యదర్శి సంస్థ కార్యకలాపాలపై సమ్మిళిత పరిస్థితులపై సంక్షిప్తమైన వ్యాఖ్య కావించిన పిదప కృతజ్ఞతలు సమర్పించారు. ఆ తరువాత జాతీయ గీతంతో సభముగిసింది.

బిరన్ అండ్ స్టీల్ కంపెనీ లాకౌట్

మృతులసంఖ్య 6 కు పెరుగుదల

కలకత్తా, అక్టోబర్ 5

బిరన్ అండ్ స్టీల్ కంపెనీ మేనేజ్‌మెంట్ నిన్న తమఫ్యాక్టరీని లాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించింది. నిన్న ఈ ఫ్యాక్టరీ కార్మికుల చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

బెలూరులోని బిరన్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీముందు జరిగిన సంఘటనలో మరణించినవారి సంఖ్య 6 కు పెరిగింది పోలీస్ కాల్పులలో గాయపడిన వారిలో ఒకరు ఆస్పత్రిలో మరణించగా రెండవ వ్యక్తి శవం ఫ్యాక్టరీ ఆవరణలో బొగ్గు కుప్పవద్ద దొరకింది, ఈశవంపైన గూడా తుపాకీకాల్పుల వల్ల కలిగిన గాయం ఉన్నది.

ఇండోనేషియా వార్తా సంస్థ "అంటారా"

ప్రభుత్వం స్వాధీనపరుచుకున్న వైనం

జకార్తా, అక్టో 5

ఇండోనేషియా ప్రధాన వార్తా సంస్థ "అంటారా" ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోబడినట్లు గత రాత్రి ప్రకటించబడింది.

అక్టోబర్ 15 నుండి అంటారా జాతీయ సంస్థగా గణింపబడుతుందని ఆ ప్రకటనలోయుంది.

17 గురితో కూడిన పర్యవేక్షక సంఘం యేర్పాటు చేయబడింది. ముఖ్యంగా క్యాబినెట్ మంత్రులే యున్న దీనికి సమాచార మంత్రి అధ్యక్షుడు 8 గురితో కూడిన జర్నలిస్టుల లీడర్ షిప్ కౌన్సిల్ గూడ ఏర్పాటు చేయబడింది.

నిజామాబాదులో సిమెంటు బ్లాక్ మార్కెటింగు

నిజామాబాదు, అక్టో 4

నిజామాబాదు మున్సిపల్ కౌన్సిలర్లు ముగ్గురు శ్రీయుతులు రాంజీ, జి- పోశెట్టి, గజానంద్ యీమధ్య జిల్లా కలెక్టర్ శ్రీ నటరాజన్‌ను కలిసి సిమెంటు బ్లాక్ మార్కెటులో విపరీతముగా అమ్మబడుచున్నదని తెలియజేశారు. బ్లాక్ మార్కెటును అరికట్టుటకు తగుచర్యలు తీసుకోగలమని కలెక్టర్ కౌన్సిలర్లకు హామీ యిచ్చారు.

లేఖావళి

పామర్రు వంతెన

అయ్యా!

పామర్రులోనూతనముగాఒకవంతెన నిర్మించారు"అది చాలా ఎత్తుగా ఉన్నది వంతెనకు రెండువైపుల కొన్ని గజాలవరకు రోడ్డుప్రక్కల ఏమీ కట్టకపోవడంచేత చిన్నకార్లు రిక్షాలు పడిపోతున్నవి, ఎందరోపడిపోయి బాధపడుతున్నారు.ఇటీవలన ఒకచిన్నకారు పడిపోయి ముక్కలు ముక్కలయింది. కనుక వంతెనకు రెండువైపుల కొన్ని గజాలవరకు రోడ్డుకిరు ప్రక్కల రోడ్డు ఉండడం అవసరం, లేకపోతే రోడ్డు మీద పోయే వాటు రోడ్డుప్రక్కగా జారి పడిపోయి ప్రమాదమునకు గురి కావచ్చును,

ఇట్లు
కోగంటిదుర్గా మల్లికార్జునరావు
పామర్రు

.....

పరంగల్లులో ఐ. ఏ. ఎస్ కళాశాల

అయ్యా,

తెలంగాణాలోని విద్యార్థులు చాలా తక్కువ మంది ఐ. ఎ. ఎస్ కు వెళ్ళుచున్నారు. చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఉపన్యాసంలో సెలవిచ్చినటుల తెలంగాణా నుండి ఇంతవరకు ఒక్కరు మాత్రమే ఐ. ఏ. ఎస్ కు వెళ్ళగుట శోచనీయం. ఈపరిస్థితిని మెరుగుపరచవలెనన్న కేరళ మైసూరు ప్రభుత్వాల వలె మన ప్రభుత్వము కూడ ఐ. ఏ. ఎస్ పరీక్షకు అభ్యర్థులను తయారు చేయుటకు ఉచిత ట్రైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయవలెను. మన ప్రాంతీయ సంఘ అధ్యక్షులు యీవిషయమైవిద్యామంత్రితోచర్చించి పరంగల్లులో అట్టి ట్రైనింగు కళాశాలను స్థాపించ చేయుదురనియు, పరంగల్లులో ఎం. ఏ. కోర్సులు వచ్చే విద్యా సంవత్సరము నుండి ప్రారంభించ చేయుదురనియు ఆశించవచ్చా?

ఇట్లు
యస్. రామారావు

.....

నిజామాబాద్ చేనేత పారిశ్రామిక సంఘ వార్షిక సమావేశం

నిజామాబాదు, అక్టో 5

గత ఆదివారం నిజామాబాదు చేనేత పారిశ్రామిక సహకార సంఘ 18 వ వార్షిక మహాసభ స్థానిక టౌన్ హాలులో సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గర్దాస్ రామస్వామి అధ్యక్షతన జరిగింది. పై సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కౌటువల్లి హనుమంతరెడ్డి పౌరోహిత్యము వహించారు. ఈసభలో పురప్రముఖులు కూడ ఉపన్యసించారు శ్రీ కాళ్ళ శంకర్ కార్యదర్శి నివేదిక చదివారు. వచ్చే సంవత్సరము 1962-63 ఆదాయ - వ్యయములు రు.4676 నష్టముతో సర్వసమ్మతముగా సభ ఆమోదించింది. కొత్త సంవత్సరము నకు ఈ దిగువ కార్య నిర్వాహకవర్గం ఎన్నిక అయినది:

అధ్యక్ష-ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు గర్దాస్ గంగారామ్, వెంటం ఎల్లయ్య, కోశాధికారిగా శ్రీ గర్దాస్ రామస్వామి, కార్యదర్శిగా శ్రీ రాం రాజేశ్వర్ మరియు 7 గురు సభ్యులుగా ఎన్నికయినారు.

పోలీసు ఉద్యోగికి లంచం ఇవ్వజూపిన ప్రయత్నం విఫలం

(ఒ-ని)

నిజామాబాదు, అక్టో 5

గతమాసం 26 వ తేదీన నిజామాబాదు జిల్లాలోని గాంధారిగ్రామంలో అవినీతిపరనిరోధకశాఖవారు అక్కడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌ను లంచం తీసుకొంటూడను నేరంక్రింద అరెస్టు చేయాలనిచేసిన ప్రయత్నం విఫలమైనట్లు తెలుస్తున్నది- సబ్ఇన్స్పెక్టర్‌ను పట్టించాలని కొందరు వనిగట్టుకొని ప్రయత్నించి పరనిరోధకశాఖ వారిని కూడా తెచ్చారని అయినప్పటికీ ఆ ఉద్యోగినిజాయితీయే ఆతనిని కాపాడినదని తెలుపబడుతున్నది- గాంధారీ గ్రామానికి చెందిన ఒకవ్యక్తి భూముల విషయమై తనకు అనుకూలముగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ చే రిపోర్టును లంచమిచ్చి వ్రాయించుకోవాలని ప్రయత్నించాడని కాని సబ్ ఇన్స్పెక్టర్ ఒప్పుకొనకపోగా పగసాధించే ఉద్దేశంతో తన తరఫునగల ఒకకామా రెడ్డి వకీలుద్వారా లంచమిప్పించాలని బట్రపన్నిబాడని తెలుస్తున్నది-

కాని ఆ సబ్ ఇన్స్పెక్టర్ డబ్బు తీసుకొనుటకు నిరాకరించాడు- తమ కుట్రప్రకారము ఆ వకీలు సబ్ ఇన్స్పెక్టర్‌ను డబ్బు తీసుకొనుమని అర్థిమాలుకున్నట్లు నటించాడు. ఈ సందర్భమును పురస్కరించుకొని అవినీతి నేర నిరోధకశాఖవారు సిబ్బందితో సబ్ ఇన్స్పెక్టర్‌కు తెలియకుండా ఆతని ఇంటిని చుట్టుముట్టారు- కాని ఆ సబ్ ఇన్స్పెక్టర్ డబ్బును తీసుకొన తిరస్కరించి తన నిజాయితీని ప్రకటించడంలో అకుట్ర విఫలమైనట్లు తెలుస్తున్నది-

వాణిజ్య వ్యవహారాలు

మెసర్స్ కళ్ళ సూర్యనారాయణ

కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్
ఫోన్ నెం 4412
హైదరాబాద్, అక్టో 5
క్వింటల్ ధరలు
(క్వింటల్ అంటే 100 కిలోల గ్రాములు)

పాలకుర్లు బియ్యం	55-00 59-00
గుర్లు	61-00 62-00
నెం. 19 నెంబర్లు	52-00 57-00
దొడ్డుబియ్యం	48-00 51-00
గర్కలు	60-00 58-00
జానకరాంలు	56-00 60-00
బంగారుతీగెలు	66-00 68-00
గౌరీబియ్యం	43-00 46-00
24 నెంబర్లు	66-00 67-00
ఎస్. కె. కె. బియ్యం	64-00 65-50
సాంబల్లు	68-00 70-00
పరంగల్ సాంబల్లు	67-00 78-00
కుమరిబియ్యం	58-00 59-00
పచ్చలొన్నలు	36-00 42-50
తెల్లజొన్నలు	48-00 49-00
తెల్లజొన్నలు	51-00 57-00
పసుపు	180-00 188-00
కందులు పెద్దవి	56-00 59-00
కందులు చిన్నవి	52-00 56-00
మినుములు	64-00 70-00
పెసలు	48-00 51-00
పెసలు	44-00 47-80
ఉలవలు	81-00 82-00
నెల్లం	55-00 66-00
మిరపకాయలు	170-00 280-00
చింతపండు	74-00 115-00
వుల్లిగడ్డ	19-00 26-75
యెల్లిగడ్డ	104-00 115-00
నెల్లనువ్వులు	90-00 105-00
ఆముదాలు	60-50 61-50
ధనియాలు	56-00 65-00
జీలకర్రలు	69-00 71-00
ఇలాతిపల్కు పెద్దది	105-00 108-00
ఇలాతిపల్కు సం 8	80-00 84-00
బిస్కిగోధుమలు	60-00 71-00
కర్ణాటక గోధుమలు	43-00 57-00
పత్తిగింజలు	85-00 87-00
కందిపప్పు పెద్దది	75-00 78-00
కందిపప్పుచిన్నది	72-00 74-00
పెసరపప్పు	57-00 60-00
మినుపప్పు	100-00 104-00
పెసరపప్పు	62-00 64-00
పల్కుమాన్ 10 కిలోలు	19-00 19-06
కల్నిపిండి	26-25 26-50

వెండి బంగారుధరలు

పమ్రాలరాఘవులుగారి చంద్రయ్య
ఫోన్ నెం. 4890
హైదరాబాద్, అక్టోబర్ 5

బంగారం	120-50
ఆర్నోక్ పీస్	120-75
పవరను	98-00
వెండి (1 కిలో)	215-00
చిల్లర	2-2?

రాకపోకలు

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి అక్టోబరు 7 వ తేదీన సాయంత్రము 6-45 గంటలకు బయలుదేరి ఒంగోలుకు వెళ్ళుతారు. అక్కడినుంచి కోరేడు, వెల్లూరుకు వెళ్ళి అక్టోబర్ 9వ తేదీన ఉదయము 10 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఎక్సైజ్, మద్యనిషేధం శాఖల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు, అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం 4 గం 30 నిముషాలకు బయలుదేరి తాడేపల్లిగూడెం వెళ్తారు. అక్కడినుంచి తీసుకరం, పాలకొల్లు, మాచవీడు, నరసాపురం, విశాఖపట్నం, సింహాచలం, ప్రాంతాలలో పర్యటించి, అక్టోబరు 11వ తేదీన సాయంత్రము 4-50 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

వైరాలో పబ్లిక్ థియేటర్

(స్వ వి.)

ఖమ్మం, అక్టో 5

వైరా గ్రామంలో పంచాయతీ కమిటి ఆధ్వర్యంలో పబ్లిక్ థియేటరు నొకదానిని ఏర్పాటు గావించుటకు గ్రామ పంచాయతీ కమిటి తీర్మానించుకొన్నదనీ, ఈ థియేటరు నిర్మాణానికి గ్రామస్థులు విరాళాలిచ్చుటకు అభ్యర్థించ జరిగినదనీ, పంచాయతీ కమిటి అధ్యక్షులు శ్రీ కాళ మూడి సీతారామయ్య తెలిపారు.

రాజంపేట పంచాయతీ సమితి

రాజంపేట, అక్టో 5

కాంగ్రెస్ వాదులు పులపుత్తూరు గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ తీము సుబ్బారెడ్డిని అధ్యక్షులుగను, వండలూరు పంచాయతీ అధ్యక్షులు కాబూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సహకారి శ్రీ వి. యం, ఇస్మాయిల్‌ను ఉపాధ్యక్షులుగను పంచాయతీ సమితి సభ్యులు రాజంపేట అసిస్టెంటు కలెక్టర్ శ్రీ ఎ. వలియవ్వన్ గారి అధ్యక్షతన సమావేశమై ఎన్నుకొనిరి.

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు కచ్చితంగా పనిచేయు
రింగోజోన్
RINGOZONE
RING WORM OINTMENT... LOTION
జోన్స్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

రామ్ డ్రైసెస్
పురుషులకు, మగువలు, పెరిలైక్‌లో మూడవ డిజైనులలో
రెడిమేడ్ దుస్తులు
మీకు తృప్తి కలిగించుటే మా ఉద్దేశ్యము
ఒక పర్యాయం ధరించి ఆనందించండి:
సేల్స్ అండ్ షోరూమ్
సుల్తాన్‌బజార్ - హైదరాబాద్.
(రేపు 7-10-62 ఆదివారం)
షాపు తెరచి వుండును.
A. A.

ఇండియాలోని ప్రఖ్యాత క్రికెట్ ఆటగాండ్రను చూడండి
హైదరాబాద్ XI వైశ: విజయనగరం XI
1962 అక్టోబర్ 6, 7, 8 తేదీలు
ఫతేమైదాన్ లో
మొయినుద్దౌలా గోల్డ్ కప్
క్రికెట్ టోర్నమెంట్ ఆహ్వానము
ప్రవేశ రుసుము

కవర్ లేని గ్యాలరీ	... 0-25 వ. పై.
కవర్ గ్యాలరీ	... 0-50 వ. పై.
పావిలియన్ స్టాండ్స్	... రు. 1/- సీజన్ రు. 10/-

14 వ సంయుక్త వారం!
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:
కులగోత్రాలు

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు
దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ.
దీపక్ హైదరాబాద్
రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
నవయుగ.

నేటి రాత్రి నేటి రాత్రి
అంజలీ పిక్చర్స్ సమర్పించు:
స్వర్ణమంజరి
కా: ఎస్. టి. రామారావు, అంజలీదేవి.
రహత్ మహల్
ముషీరాబాద్,
ఆటలు: 2-30, 6-00, 9-30.
—ఫిల్మీయా విడుదల.

బలిమ్మవారి లివర్‌కూర్
సిల్లల లివర్, స్లీప్‌ఎన్ వ్యాధులకు
ప్రతినెల సంప్రదించండి:-

స్థలము	తేది సమయం	అడ్రసు
సికింద్రాబాద్	8 తేది: (ఉ॥ 9 నుండి 12)	శాక్‌మహాల్ హోటల్ సరోజినీదేవి రోడ్.
హైదరాబాద్	9 తేది: (ఉ॥ 9 నుండి 12)	న్యూ శాక్ మహల్ హోటల్ - రెసిడెన్సీ రోడ్
తెనాలి	12 తేది: (ఉ॥ 9 నుండి 11)	కన్యకాపరమేశ్వరి సత్రం
చీరాల	13 తేది: (సా॥ 3 నుండి 5)	రాజ్ మహల్ లాడ్జి (రైల్వే స్టేషన్ వద్ద)
గుంటూరు	14 తేది: (ఉ॥ 9 నుండి 12)	మెడికల్ స్టోర్స్ కొత్తపేట.

కాంచి:
ఓరుగంటి వారివీధి జమ్మివెంకటరమణయ్య & సన్స్
విజయవగరం హిందీవీధి గాంధినగర్, (P. O.) విజయవాడ-3

నేటి రాత్రి నేటి రాత్రి
వాహినీ వారి:
గుణసుందరి కథ
(కొత్త ప్రింటు) (తెలుగు)
కా: శివరావు, రేలంగి, జానియర్ శ్రీరంజని, శాంతకుమారి, మాలతి.
దర్శకత్వం: కె. వి. రెడ్డి
గమనిక: దినిలో శ్రీ ఏడుకొండల వెంకటేశ్వరస్వామి మహాత్యము రెండు రీల్లు ప్రత్యేకముగా చూపబడును.
కమల్ టాకీసు- హైదరాబాద్
మూడు ఆటలు: 2-30, 6-0, 9-30.
టి. వి. పిక్చర్స్ రిలీజ్.

విజయవంతమైన 12 వ వారము!
ఫిల్మాలయా సమర్పించు: ఎస్. ముఖర్జీస్:
ఏక్ ముసాఫిర్ ఏక్ హసీన
కా: జాయ్ ముఖర్జీ మరియు సాధన.
నిర్మాత: ఎస్. ముఖర్జీ. దర్శకత్వం: రాజ్ ఖోస్లా.
నౌరంగ్- హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.
అద్భుత ఆకర్షణ:
ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అమెరికా పర్యటన రీల్స్ రంగులలో చూపబడుచున్నవి.
పూర్తిగా మార్పుచేయబడిన నూతన కథను చూచి ఆనందించండి.

మరియు 2వ వారం:
రాజరాజేశ్వరి- వరంగల్. హమీద్- వాంకిడి
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

20 వ అఖరి వారం
ఎ. వి. ఎమ్స్:
మైచుప్ రహూంగి
కా: సునీల్ దత్, మీనాకుమారి.
ప్యాలెస్- హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
AVM PRODUCTIONS
మరియు
కాయ్ టాకీస్- బోలారం
న్యూ మదన్- గుల్బర్గా
సైదియా- బారంగాబాద్
అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

కరాచీలో విద్యార్థులకు పోలీసులకు ఘర్షణ

ఒకని మృతి, 150 మందికి గాయాలు

కరాచీ, అక్టో 5

నిన్న ఇక్కడ బ్రహ్మాండమైన విద్యార్థుల ప్రదర్శనలను అణచడానికి పోలీసులు లాఠీఛార్జి జరుపవలసిన సందర్భములో మొత్తము 150 మంది గాయపడ్డారు, ఒకరు చనిపోయారని తెలుస్తున్నది.

ఆసుపత్రిలో 20 మంది చేర్చబడ్డారు. వారిలో 8 మంది నిరశనదీక్షలో ఉన్న విద్యార్థులు కూడా ఉన్నారు.

కరాచీనుండి 12 మంది విద్యార్థులను బహిష్కరిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఉత్తర్వులను ఉపసంహరించుటలో వలసిందిగా కోరుతూ విద్యార్థులు కరాచీ వీధుల్లో ఊరేగింపు చేశారు. విద్యార్థులు రాళ్ళురువ్వగా 42 మంది పోలీసులకు కూడా గాయాలు తగిలాయి. ఒక జీప్సుకు కూడా నిప్పు తగులబెట్టారు.

వాణిజ్య పరిశ్రమల శాఖ

ప్రభుత్వ చేతివృత్తులు కుటీరపరిశ్రమల ఎంపోరియం,
గన్‌ఫౌండ్రి, హైదరాబాద్.

1962 అక్టోబర్ 7 వ తేదీ దసరా పండుగ సందర్భంగా తమ పోషకుల సౌకర్యార్థం తెరచి ఉంటుందని చేనేత వస్త్రాలపై అవాడు పది శాతం ప్రత్యేక రిబేటు ఇవ్వబడుతుంది.

డైరెక్టర్,
వాణిజ్యపరిశ్రమల శాఖ.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రత్యేకతలతో విజయవంతముగా నడుచుచున్నది

నంది పిక్చర్స్ :

నాగార్జున

(తెలుగు)

తా: జి. వరలక్ష్మి, సంధ్య, కాంతారావు, రాజబాబు, నాగయ్య, రమణారెడ్డి, మిక్కిలినేని, రమాదేవి, సత్యనారాయణ.

సంగీతం:
రాజన్ అండ్ నాగేంద్ర

దర్శకత్వం:
వై. వి. రావు

నిర్మాత:
కె. ఎమ్. నాగన్న

సాగర్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

ఆటలు: 2.30, 6.00, 9.30.

లక్ష్మి వరంగల్

—నాథ్ పిక్చర్స్ విడుదల.

దసరా ఆకర్షణీయ చిత్రం:
శ్రీ కృష్ణసాయి ఫిలింస్ వారి:

మాయామోహిని

నిర్మాత:
యర్రాప్పారావు

దర్శకత్వం:
పాలమూరుకృష్ణమూర్తి



తా: కాంతారావు, హరిణి, శివాజీ, అయ్యర్, ఉదయకుమార్.

అశోక్ హైదరాబాద్
మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30

మరియు మోహన్ - నిజామాబాద్

—పూర్ణ పిక్చర్స్ విడుదల.



బసంత్

హైదరాబాద్

&

ప్యారడైజ్

సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30

పద్మశ్రీ వారి

సిరిసంపదలు

డైరెక్షన్... పి. పుల్లయ్య. B.A

Edited printed and Published by N. NarothamReddy M. A. for the Golkonda Publication Ltd. at Golkonda Printing Press (A. P.)

రాష్ట్రపతి గవర్నర్, జనరల్ ఎస్. ఎం. శ్రీనగేష్ సెప్టెంబరు 29, 30వ తేదీలలో వాగార్జున సాగర్ ప్రాజెక్టు, నందికొండ మ్యూజియంలను సందర్శించారు. (పైచిత్రము) వాగార్జునసాగర్ డాం చీఫ్ ఇంజినీర్ కాపిలి డాం నమూనాను వివరిస్తున్నారు. వాగార్జునసాగర్ డాంవద్ద కార్మికులు గవర్నరు రాకకై ఎదురు చూస్తున్న దృశ్యాలు. (దిగువ) వాగార్జున కొండమీద శిలాలాంబ గవర్నర్ చూచారు.

యెమెన్ విప్లవకారులు కొందరు అరెస్టయ్యారట

అమ్మాన్, అక్టోబర్ 5

యెమెన్ ఇమాంకు అనుకూలముగా ఉన్న కొందరు ఆటవికులు అనేకమంది విప్లవకారుల్ని అరెస్టు చేసినట్లు యిక్కడి యెమెన్ ప్రతినిధి వర్గం ఒక ప్రకటనచేసింది.

యెమెన్‌లోని తాఫ్‌లో ఈ అరెస్టులు జరిగాయట.

మిసిసిపిలోని ఫెడరల్ దళాల తగ్గింపు

అక్స్‌ఫర్డు, అక్టోబర్ 5

ఫెడరల్ సర్వీసుకు పిలువబడిన 11 వేలమంది మిసిసిపి జాతీయ రక్షక దళంలోని వారు యీ రాత్రికి తగ్గించబడుతారని తెలుపబడుతున్నది. వీరిలో 3500 మంది మాత్రమే తొలగిస్తారట.

మిసిసిపి యూనివర్సిటీ ప్రాంతంలో ఉన్న 8 వేలమంది రక్షకుల్ని మాత్రం అలాగే ఉంచుతారు.

సమితులు, పరిషత్తుల అధ్యక్షుల వ్యక్తిగత వ్యవహారణ

ఏ. సి. సి. కార్యదర్శి విమర్శ

(స్వ. వి)

విజయవాడ, అక్టోబర్ 5

మహాత్మాగాంధీ ఆశించిన పరిపాలనా వికేంద్రీకరణ విధానాన్ని అమలు జరపవారికి, గ్రామసీమల అభివృద్ధికి మనము పంచాయతీరాజ్‌ను అమలు జరుపుకుంటున్నాం. ఇదే పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల అధ్యక్షులు కొన్నిచోట్ల వ్యక్తిగతముగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ కార్యకర్తలను పంపదలచుకుంటూ పరిపాలనా వ్యవహారాలను ఇలా కొనసాగించడంలో ఎంతో ప్రమాదం ఉన్నది. అది ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలలో కొన్నిచోట్ల మనలోపాలకూ కారణమైంది అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సోమన్న రావు పిన్న ఒక్కడ ఉద్ఘాటించారు.

పట్టణ కాంగ్రెసువారు గాంధీ జయంతి సందర్భముగా నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమాన్ని శ్రీ సోమన్నరావు ప్రారంభించారు. ఆయన అనేక ప్రాంతాలు పర్యటించి ఆ ప్రాంతాల ప్రజల విజ్ఞప్తులను అందుకున్నారు. ఈ సందర్భములో జరిగిన సభలో మాట్లాడుతూ అధికార పదవులలో ఉన్న కాంగ్రెసువారు కార్యకర్తలను సంప్రదించి వ్యవహరించాలని అన్నారు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకొనేందుకు ఈ పాదయాత్ర చక్కగా ఉపయోగపడగలదనికూడా ఆయన అన్నారు

విజయవాడ పురపాలక సంఘంలో కాంగ్రెస్ వారులు గెల్చుందటంపట్ల సంతోషమనీ, కైర్‌మన్, పట్టణ కాంగ్రెసు సంఘములో సంప్రదించి వ్యవహరిస్తూ తగిన కృషి చేయాలని ప్రభుత్వము. ఎ. పి. సి. సి. లు వారికి కావలసిన సహాయము చేయగలదని శ్రీ సోమన్నరావు అన్నారు.

జాతీయ సమైక్యతాభావాన్ని పెంపొందిస్తూ ప్రస్తుతపరిస్థితులలో ప్రతివారూ చెప్పుకోతగ్గ ప్రభుత్వాన్ని ఇలపరచవలసిన ఆవశ్యకత యెంతైనా ఉన్నదన్నారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తురుపిళ్ళపట్టి స్వాగతము చెప్పుతూ పట్టణ జనాభా పెరుగుతున్నా దాని పాలకార్యాలు మాత్రము పెరగటము లేదనీ ఇందుకు కాంగ్రెసు మునిసిపల్ కౌన్సిలూ, ప్రభుత్వమూ కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత పాదయాత్రలో మునిసిపల్ కైర్‌మన్ జనాబ్ ఎస్. ఎం. ఎ. కుద్దూస్, పట్టణ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య, కుంచేరు సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ ముక్కుపేటి వెంకటరామయ్య ప్రభృతులు, అనేకమంది మునిసిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలూ పాల్గొన్నారు.

బందరులో

బందరులోని జిల్లా కాంగ్రెసు కార్యాలయములో యువజన కాంగ్రెసు, పట్టణ కాంగ్రెసు, మండల కాంగ్రెసు సంఘాల ఆధ్వర్యాన గాంధీ జయంతి పూజ పారిపాను సంకీర్తన మొత్రియక్షము జరిగినది.

న్యూమలన్ పేట అల్లుటిక్ అసోసియేషన్

హైదరాబాద్, అక్టోబర్ 5

న్యూమలన్ పేట అల్లుటిక్ అసోసియేషన్ తరపున నిర్వహించబడుతున్న "స్వాతంత్ర్య దినోత్సవ బాలికల్ టోర్నమెంటు" సైదాబాద్ న్యూస్‌లు రేపు సాయంత్రం 5 గంటలకు ఏజీ హాకీ స్టేడియం - విక్టరీ ప్లే గ్రౌండ్స్ మధ్య పోటీలు జరుగును. ఈ సందర్భమున పొరవిమానయానం శోధక డిప్యూటీ మంత్రి శ్రీ అహ్మద్ మొహిద్దీన్ గెలుపొందిన బాలికకు బహుమతి ప్రదానం గావింతురు. మానవేంద్రెండింగ్ ఇంజినీర్ మేజర్ రామస్వామి అధ్యక్షత వహించెదరు.

ఈ సందర్భమున శ్రీయుతులు ఎం. ఎం. హాషిమ్ ఎం.ఎల్.ఎ: టి. అంజయ్య ఎం.ఎల్.ఎ. బి ఎం. రాజ్; కె. ఎం. ఖాన్ ఉపన్యసించెదరు.

సవ్యసాచితీ సమితి అధ్యర్యాన మహాకవి గురజాడ అప్పారావును గురించిన గోష్ఠి అక్టోబరు 8వ తేదీ సాయంత్రం 6-10 గంటకు కె. ఎం. పి. ఎ. లో జరుగుతుంది. శ్రీ గిడుగు వెంకట సీతాపతి అధ్యక్షత వహిస్తారు. శ్రీ రాజారావు, శ్రీమతి దుర్గ భారతాదేవి గోష్ఠిలో పాల్గొంటారు. పిమ్మట సవ్యసాచితీ సమితి నాటక శాఖ తరపున నాట్యాచార్య శ్రీ భాగవతుల రామకోటయ్య నేతృత్వాన "అవధాన రాజకం" నృత్య నాటకం ప్రదర్శించబడుతుంది.

శ్రీ కె. సోమన్నరావు (ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి) శ్రీ కొదాలి అంజనేయులు అధ్యక్షతన జరిగిన కాంగ్రెసు వర్కర్ల సమావేశములో మాట్లాడారు. శ్రీ సోమన్నరావు మాట్లాడుతూ గాంధీజయంతి పూజ పారిపాను, ఉపన్యాసాలు, మీటింగులు పెట్టినా లాభములేదు. వారి ఆశయాలు నెరవేరిన నాడేవారి ఆత్మశాంతి చేకూరుతుంది. అవాడు కాంగ్రెసు సేవకుడు ఏ గ్రామానికైనా వెడితే మంచి గౌరవము ఉండేది. అది ఈవాడు లేదు. పదవుల వ్యామోహం, కులతత్వము లోపము పోట్లాడుకోడమువల్ల కాంగ్రెసు జనాదరణకు కొంత కారణమైంది. కాంగ్రెసు కార్యకర్తలవల్ల ఎన్నికలలో గెలిచి మంత్రి అయిన తరువాత వర్కర్లనే మరిచి పోతున్నారు కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందినవాడేదేశంలోఅభివృద్ధిచెందుతుంది. ఎన్నికల్లో ఓడినప్పటికి నిరాశ చెందక అక్కడే ఎక్కువ సేవ చేసి విజయము పొందాలి అని పేర్కొన్నారు. శ్రీ చిన్నకోట ధర్మారావు మాట్లాడుతూ ప్రతి కాంగ్రెసు సభ్యుడూ తన్నునిరిగా భద్రరు కట్టాలని కోరారు.

శ్రీ కొదాలి అంజనేయులు మాట్లాడుతూ గాంధీగారు కాంగ్రెసు వారికే నాయకుడవారు. ఆయన ప్రపంచానికే నాయకుడవారు. పూర్వము కాంగ్రెసువారు పదవులు వస్తాయని రేకసేవ చేయలేదు అది ఈవాడు కేవలము పదవులంకోసమే అన్నట్లు మారింది. కొత్త నాయకులు అవతరించుచున్నారు అస్తి పారిశుద్ధ్యము చేయడమువల్ల ప్రయోజనంలేదు. ఆత్మశుద్ధి లేనంతో వారి అభివృద్ధి ఉండదని తెలిపారు.

దక్షిణ భారత నటీనట సమాఖ్య వార్షిక ఉత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

దక్షిణభారత నటీనట సమాఖ్య 5వ వార్షికోత్సవాలు ఇటీవల ఇక్కడి కమ్యూనిటీహాలులో జరిగాయి. కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణ పరిపాలనా శాఖ ఉపమంత్రి శ్రీ రాజకొండ జగన్నాథరావు అధ్యక్షత వహించారు. సందర్భాన్ని స్థానిక అందాలు, కళ్ళజిగులు తళుక్కుమనేయ్యారు. శ్రీమతి వరలక్ష్మి రామస్వామి ప్రార్థన గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. సమాఖ్య కార్య వర్గం తరపున జా. అయ్యగారి వీరభద్రరావు స్వాగతం చెప్పారు.

శ్రీ జగన్నాథరావు అధ్యక్షోపన్యాసమిస్తూ, సమాఖ్య దినదినాభివృద్ధి చెందుతూ రాజధాని నగరంలో పటిష్టమైన సంస్థగా రూపొందినందుకు అభినందించారు. వివిధభాషల వారికి ప్రాతినిధ్యంయిస్తూ వివిధసంస్కృతుల వికాసానికి యథోచితంగా కృషిచేస్తూ, సమాఖ్య జాతీయ సమైక్యతకు యెంతో దోహదం చేస్తున్నదని పేర్కొన్నారు.

సమాఖ్య కార్యదర్శి శ్రీ వ్యాయపతి రామచంద్రరావు వార్షిక నివేదికలో ఈ సంవత్సరం కార్యక్రమాలను సమీక్షిస్తూ, తమ సంస్థకు జాతీయస్థాయి, తన్నుపై నిలబడగలిగే స్థితికలేకూరిందని తెలిపారు.

తరవాతగా శ్రీ ఎం. వి. రమణరావు, శ్రీ కాలకంద్ర అప్పారావు వర్గీయిస్తూ సమాఖ్య ఇంకా ఉన్నత స్థితికాలని ఆశిస్తూ ప్రసంగించారు.

ఆ తరువాత సాంస్కృతిక కార్యక్రమం ప్రారంభమైంది. కుమారి మంజులా రామారావు, శ్రీ మతి వి. కృష్ణవేణి పాటలు పాడారు. సమాఖ్య సభ్యులు "శాస్త్రి" అనే కన్నడ నాటకము, తుఫాను తెలుగు నాటకమును ప్రదర్శించారు.

శ్రీ కె. వి. కృష్ణయ్య హరికథా కాలక్షేపం, లోలాటం జానపద నృత్యంకూడా నిర్వహించి అలరించాయి.

అమెరికా యాత్రిక పజంట్సుకు ముఖ్యమంత్రి విందు

హైదరాబాద్, అక్టోబర్ 5

ప్రస్తుతము రాష్ట్రములో పర్యటిస్తున్న అమెరికా యాత్రిక పజంట్సుకు, ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్. సంజీవరెడ్డి తమ నివాస గృహము, గ్రీన్‌లాండ్సులో విందు యేర్పాటు చేశారు. విజయవాడకుచెందిన కుమారి పద్మా కనకదుర్గ కూచిపూడినృత్యాన్ని ప్రదర్శించింది. ముఖ్యమంత్రి అతిథులతో ఖులాసాగా కబుర్లతో గడిపారు. యాత్రిక బృందము సభ్యులు కూచిపూడి నృత్యరీతులను ఆసక్తితో తిలకించారు ముఖ్యమంత్రి వర్తకపు అమెరికా యాత్రిక బృందానికి పరిచయము చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. వి. వర్కింగ్ అధ్యక్షుడు శ్రీ ఎ. వి. సుబ్బారావు యువ వెల్ఫేర్ కార్యక్రమం క్రింద అక్టోబరు 16వ తేదీన మలయా, జావాలకు వ్యాపారానికి వెళ్తారు.

ధాకాకు పాక్ విమానదళానికి చెందిన జెట్ విమానాల రాక

ధాకా, అక్టోబర్ 5

పాకిస్థాన్ విమానదళానికి చెందిన 8 సబ్‌జే జెట్‌విమానాలు నిన్న పశ్చిమ పాకిస్థాన్‌నుండి వచ్చి ఇక్కడ దిగాయి, ధాకాలో ఆ విమానాలు కొన్నాళ్ళుంటాయట. ఇన్ని సబ్‌జెట్ విమానాలు ఒక్కసారిగా ధాకాకు రావడం ఇదే ప్రథమం.

ధోలా గస్తీ కేంద్రానికి వద్ద ప్రశాంతత

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

నేఫా ప్రాంతములోని ధోలాగస్తీ కేంద్రమువద్దభద్రతరోజు జరుగుతూ కాస్త శాంతత మరియు పైకి ప్రశాంతత మధ్య కాలువలు ఉడుగతేరు.

తప్పక దర్శించండి

నేడు ఉ॥ 10—0 గం॥

4 రోజుల గొప్పవేలం

నవాబ్ పాలార్ ఇంగ్లీషు పేర్కొనబడిన అమూల్య వస్తువులను నవాబ్ పాలెస్ పబ్లిక్ స్కూల్ రోడ్‌లో జరుపబడును.

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్

4 వ సంయుక్త వారం

ఉత్తమ విశేషవంతమైన చిత్రం

కౌలస్య ప్రొడక్షన్స్ వారి

నువ్వా - నేనా?

(తెలుగు)

తా: కాంతారావు, కేవిశ, కళ్యాణి, రాజశ్రీ, రాజబాబు, వి. సుబ్బారావు (జూనియర్) బాలకృష్ణ, పెకేటి, సత్యనారాయణ.

ప్రభాత్ హైదరాబాద్
అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15 9-30.

మరియు

శ్రీరామా వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.



స్వస్తి శ్రీ శుభకృత్‌నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ నవమీ, సోమవారం (8-10-62) ఉదయం గం. 8-30 ని. లకు కీర్తిశేషులయిన మా తండ్రి మల్లిపూడి పళ్లంరాజుగారి పెద్ద కార్యము జరుగును; కాన బంధుమిత్రులకు తెలియపర్చుకుంటున్నాము.

ఇట్లు
హైదరాబాద్ మంత్రి సుపాలబజారు హైదరాబాదు 1-10-62
మల్లిపూడి వీరాస్వామి
మల్లిపూడి శ్రీరామ
సంజీవిరావు

హైద్రాబాద్ రేసెస్

సికింద్రాబాద్

8 వ రోజు ఆదివారం 7-10-1962

5 పందెములు

మొదటి పందెం సా॥ 3-0 గం.

2 కప్ రేసులు:

వీరార్ గోల్డ్ కప్, అహ్మత్‌జా గోల్డ్ కప్.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా
జిల్లా విస్తా: హైదరాబాద్-4 (అం. ప్ర.)

టెండర్లు

దిగువ సందర్శించిన పదార్థములన్నిటికొరకు తేదీ తరువాతనిరయిన పక్షయి చేయుటకు రిజిస్ట్రార్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారికి 30-10 1962 లోపు అందునట్లు సీల్డు టెండర్లు పంపవలెను.

(1) వంట్లు
(2) కేశరి
(3) జెయిరి
(4) పోర్క్
(5) చేప
(6) మటన్
(7) కోళ్ళు
(8) కూరలు
(9) ప్రావిజన్
(10) మామిడి

ఏ కారణము చూపక ఏ టెండరయినా నిరాకరించుటకు రిజిస్ట్రార్ హక్కు కలిగియున్నారు. మరియు శ్రేష్ఠమైన రకములనాని టెండరు తక్కువ రేటు అంగీకరించుటకు సిద్ధపడరు. టెండరు చేయబడిన రేట్లు అంగీకరించే టెండరు అగ్రిమెంటు తేదీ నుండి 31-12-1962 వరకు అమలులో వుండును. క్యాంటీనులు మెట్రిక్ యూనిట్లలో వుండవలెను. కోరబడిన డిపాజిట్ పైకం రు. 25/- ప్రతి టెండరుదారు తన టెండరుకంటె అధికమవుతవలెను. అంగీకరించబడిన టెండరు దాన్లు పదార్థములను కాలేజి ఆవరణలోకి అందజేయవలెను.

టెండర్ ఫారములను కార్యాలయము నుండి పనిదినాలలో ఉ॥ 9-30 నుండి 4-30 మధ్యన పొందవచ్చును.

జి. గోపాలకృష్ణ నాయుడు
రిజిస్ట్రార్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం 4-10-62

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించిన పనులకు సంబంధించిన పనులకు మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 6-10-62 శనివారం సా॥ 3-0 గం. జరుపబడి దిగువ విషయముల పరిశీలించబడును:

28-8-62 ఎజెండా నెం. 80 లోని 14 నుండి 88 అంశములు.
28-8-62 ఎజెండా నెం. 81 లోని 89 నుండి 44 అంశములు.

కార్యదర్శి.

ప్రభుత్వోద్యోగులకు సదవకాశం

16 ప్లాట్ల గొప్పవేలం అమ్మకం

అంబర్‌పేట్ స్పిన్నింగ్ ఫ్యాక్టరీ రోడ్డులో అంబర్ పేటవద్ద మార్కెట్ టౌన్‌షిప్ మొదటి 800 నుండి 610 చ. గ. 16 ప్లాట్లు కాచిగూడ స్టేషన్ వెనుకగల వాటిని 14-10-1962 ఉ॥ 9-30 గం॥ వేలం చేయబడును.

ఆంధ్రప్రదేశ్ ఆక్షనీర్స్
ఇసామియాబజార్.